

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 30 | జూలై | 2025 | పేజీలు : 22

# భక్తిశ్రద్ధలతో నాగులపంచమి

**లక్ష తమలపాకులతో ప్రత్యేక అలంకరణ**

**పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్న మహిళలు**

**ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**ఉదయంనుండే ప్రత్యేక అభిషేకాలు, పూజలు**

గీసుగొండ జులై 29 మేజర్ న్యూస్ (సూర్య): నాగుల పంచమి వేడుకలను సోమవారం ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల సుదర్శనాచా ర్యులు, శ్రీహర్షలు మాట్లాడుతూ నాగుల పంచమి సందర్భంగా నాగేంద్ర స్వామిని పలు రకాల పుష్పాలు, లక్ష తమలపాకులతో మిగతా 3లో..



# రిజెక్ట్ చేస్తే.... కారణం చెప్పాల్సిందే

**భూ భారతి లో తిరస్కరణకు లిఖిత పూర్వకం గా కారణం చెప్పాలన్న సర్కార్**

**రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవన్న మంత్రి పొంగులేటి**

**ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలు పరిష్కరించాలన్న ప్రభుత్వం**

**పారదర్శకంగా భూ భారతి**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 28, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రజల ఆలోచన లు, ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదద్దుకున్న భూ భారతి చట్టం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. పకడ్బందీగా అమలు చేయాల్సిన భాద్యత జిల్లా మిగతా 2లో..



# ఎలకల మందు తాగి విద్యార్థి ఆత్మహత్య

**నా కొడుకు చావుకు అబ్యాస్**

**పాఠశాల యాజమాన్యమే కారణం**

**హాస్టల్లో ఫుడ్ నాణ్యత లేదని ఫుడ్ ఇన్స్పెక్టర్ కు చెప్పడంతో నా కొడుకును మానసికంగా వేధించారని తల్లిదండ్రుల ఆరోపణ**

# అంబటిపల్లిలో ఘోరం

**చిన్నారిపై దూసుకెళ్లిన స్కూల్ వ్యాన్**

**అక్కడికక్కడే చిన్నారి మృతి**

**శోకసముద్రంలో అంబటిపల్లి గ్రామం**




మహాదేవపూర్, జూలై 29, మేజర్ సూర్య న్యూస్: మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం దారుణం జరిగింది. అన్నను బస్సు ఎక్కిద్దామని వచ్చిన చెల్లి పై ప్రైవేట్ స్కూల్ వ్యాన్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. వివరాల్లోకి వెళితే అంబటి పల్లి గ్రామానికి చెందిన సింగనేని మల్లేష్ భాగ్య దంపతులకు మిగతా 2లో..

# 31వ తేది నుండి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



2 లో




## అంబటిపల్లిలో ఘోరం

## చిన్నారిపై దూసుకెళ్లిన స్కూల్ వ్యాన్



మొదటి పేజీ తరువాయి..

ఇద్దరు సంతానం ఒక బాబు (5), శ్రీహర్షిని (3) ఉన్నారు. తన అన్నను స్కూల్ వ్యాన్ ఎక్కించడానికి వారి తల్లితో పాటు వెళ్ళింది. స్కూల్ వ్యాన్ ఎక్కిచ్చిన అనంతరం స్కూల్ వ్యాన్ ఒక్కసారిగా బయలుదేరింది అక్కడే ఉన్న చిన్నారి శ్రీహర్షిని ప్రమాదవశాత్తు బస్సు వెనక టైర్ కింద పడడంతో తలపై నుండి స్కూల్ వ్యాన్ వెళ్లగా చిన్నారి శ్రీహర్షిని అక్కడికక్కడే మృతి చెందింది. శ్రీ హర్షిని మృతి చెందడంతో అంబటిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహాదేవపూర్ పోలీసులు స్కూల్ వ్యాన్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

## 31వ తేది నుండి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 29, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో ఈ నెల 31వ తేది నుండి మూడురోజుల పాటు తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2025 నిర్వహిస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. మామూనూర్ పి.టి.సి వేదికగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లకు తెలంగాణ రాష్ట్రంలోని ఏడు పోలీస్ కు చెందిన జోన్లతో పాటు సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్లు, సిఐడి ఇంటలిజెన్స్, యాంటీ నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ వింగ్, జి. ఆర్. పి, ఐటీ అండ్ టి, అక్టోపస్, గ్రేహౌండ్స్ విభాగాలకు చెందిన సూమారు వెయ్యికి పైగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైటిఫిక్ ఎయిడ్, యాంటీ సబటేజ్ చెక్, కంప్యూటర్, డాగ్ స్క్వాడ్, ప్రొపెషనల్ ఫోటో గ్రాఫీ, వీడియో గ్రఫీలకు సంబంధించిన 25 విభాగాల్లో పోటీ పడుతారని తెలిపారు. పోటీలను 31తేదిన ఉదయం 9గంటలకు రాష్ట్ర స్థాయి పోలీస్ ఉన్నతాధికారి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి డ్యూటీ పోటీలను ప్రారంభించబడుతుందని, అలాగే ఆగస్టు 2వ తేదిన పోటీల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ముఖ్య అతిథుల చేతుల మీదుల విజేతలకు పతకాలను అందజేయడంతో పాటు , ఛాంఫియన్ షీప్ ట్రోఫీలను అందజేయనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీస్ సింగ్ తెలిపారు.

# రిజెక్ట్ చేస్తే... కారణం చెప్పాల్సిందే

మొదటి పేజీ తరువాయి..

కలెక్టర్లదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏ ఒక్క భూ సంబంధిత దరఖాస్తు నిర్ధిష్టమైన, లిఖిత పూర్వకమైన కారణం లేకుండా తిరస్కరించడానికి వీలేదని స్పష్టం చేసింది. తహశీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు ఇష్టమొచ్చినట్లు అప్లికేషన్లు తిరస్కరిస్తున్నారన్న ఫిర్యాదు లు వెల్లువెత్తున్నట్లు ప్రభుత్వం భావిస్తుంది. ఈ నేపథ్యంలో అందుకు ఖచ్చితమైన , సరైన కారణాన్ని చూపాల్సిందేనని స్పష్టం చేసింది. దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని తెలిపిం ది. క్షేత్ర స్థాయిలో కొంత మంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునారావృతం కాకుండా చూడాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. గతంలో ధరణి పోర్టల్ లో దరఖాస్తులు పెట్టకున్నప్పటికి వాటిని కారణంగా లేకుండా కింద స్థాయి సిబ్బంది రిజెక్ట్ చేయడంతో ప్రభుత్వం నిర్ణయించిన రెవెన్యూ సదస్సులో భారీగా దరఖాస్తులు వచ్చినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఫీల్ లెవెల్ లోనూ తహశీల్దార్లు ఇష్టారీతిన దరఖాస్తులు తిరస్కరిస్తున్నారనే ఆరోపణలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సర్కార్ దీనికి కళ్లెం వేసేందుకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. గతంలో మాదిరి ఇష్టమొచ్చినట్లు వ్యవహరించొద్దని , అక్రమాలకు తావివ్వకూడదనే ఈ నిర్ణయం తీసుకుంది. వాస్తవాని



కి భూ భారతి చట్టం ప్రకారం భూ భారతి పోర్టల్ లో ఏ అప్లికేషన్ పెట్టుకున్నా వాటిని రిజెక్ట్ చేస్తే కారణం చెప్పాల్సి ఉంటుంది. ఇప్పుడు అన్ లైన్ లో దరఖాస్తు స్వీకరించడం పెద్ద ఎత్తున దరఖాస్తులు రావడంతో వాటిని డిస్పోజ్ చేసేందుకు లేని పోని కారణాలు పెట్టి తిరస్కరణ చేయడం ఉండకూడదని , అవినీతికి అస్కారం ఉండొద్దని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. దీంతో రైతులు లబ్ది పొందనున్నారు.

# ఎలకల మందు తాగి విద్యార్థి ఆత్మహత్య

తొర్రూర్ జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని అభ్యాస్ ప్రవేట్ పాఠశాలలో శనివారం రాత్రి పదో తరగతి విద్యార్థి పాఠశాల హాస్టల్లోనే ఉంటూ ఎలకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ లో తల్లిదండ్రులకు తెలియకుండానే పాఠశాల యాజమాన్యం వైద్యం చేపించారని విద్యార్థి పరిస్థితి విషమించడంతో వరంగల్ లో ఉన్న ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారని అనంతరం విద్యార్థి తల్లిదండ్రులైన తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామం మర్రికుంట తండా కు చెందిన భానోత్ వెంకన్న అనిత తల్లిదండ్రులకు సమాచారం చేరవేసి విద్యార్థి పరిస్థితి సీరియస్ కావడంతో హైదరాబాద్ కు తరలిస్తుండగా మృతి చెందిన ఘటన తొర్రూర్ లో చోటుచేసుకుంది. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం తన కుమారుడైన బానోత్ వెంకట చైతన్య గత మూడు సంవత్సరాలుగా అభ్యాస్ స్కూల్లోనే ఉన్న హాస్టల్ లోనే ఉంచి చదివిస్తున్నామని తన కొడుకు ఎలాంటి ఇబ్బందులు గాని లేవని తాను సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేవాడని అలాంటి నా కుమారుడు పాఠశాలకు ఆహార భద్రత అధికారి వచ్చి ఆకస్మిక తనిఖీలు చేపట్టాడని నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తుండగా తన కుమారుడు అధికారికి నాసిరకం ఆహారం పెడుతున్నాడనీ విద్యార్థి అధికారికి చెప్పాడని ఇది మనసులో పెట్టుకున్న పాఠశాల యాజమాన్యం తన కుమారుడిని మానసికంగా వేధించడంతో నా కుమారుడు ఆత్మహత్యకు పాల్పడే విధంగా ప్రేరేపించారని ఆరోపిస్తూ కన్నీరు మున్నీరయ్యారు. అదేవిధంగా హాస్టల్లో ఉన్న విద్యార్థికి ఎలకల మందు ఎలా వచ్చిందని పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థి తల్లిదండ్రులు నిలదీయగా, పొంతనలేని సమాధానం చెప్పి కొంతమంది నాయకులు అధికారులు ప్రైవేట్ పాఠశాల యజమాన్యానికి వత్తాసు పలుకుతూ తమని భయభ్రాంతులకు గురి చేశారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థి వాడే తన డైరీ కూడా లేకుండా యాజమాన్యం దాచిపెట్టి ప్రాణాన్ని తీసి ఆత్మహత్యగా చిత్రీకరించి నాటకం ఆడుతు విద్యార్థి పై తప్పుడు నిందలు వేస్తూ సమస్యను పక్కదారి పట్టిస్తున్నారని తల్లిదండ్రులు కన్నీటి సంద్రమయ్యారు. ఈ సంఘటనకు ఈ ప్రాంత అధికారులు కూడా యాజమాన్యానికి కొమ్ము కాస్తూ బలవంతంగా మమ్ములను సెటిల్మెంట్ చేసుకోవాలని ఒత్తిడి చేశారని దాని మూలంగా విధిలేక వారు చేసిన సెటిల్మెంట్ పై సంతకాలు చేశామన్నారు. కావున నా కొడుకు చావుకు కారణమైన అభ్యాస్ స్కూల్ యాజమాన్యంపై న్యాయ విచారణ చేపట్టి పాఠశాలలో ఉన్న సిసి పుటేజీల ఆధారంగా పాఠశాలపై కఠిన చర్యలు తీసుకొని యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని





తల్లిదండ్రులు బంధుమిత్రులు డిమాండ్ చేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ డీఈవోలు వెంటనే స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పలు విద్యార్థి సంఘాలు కోరారు.

### జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి వివరణ

తొర్రూర్ డివిజన్ కేంద్రంలో అభ్యాస్ పాఠశాల విద్యార్థి ఆత్మహత్య ఘటనపై రవీందర్ రెడ్డిని పత్రిక డివిజన్ ప్రతినిధి చరవాణి ద్వారా వివరణ కోరగా స్థానిక ఎంఈఓ ద్వారా తనకు సమాచారం అందిందని, విద్యార్థి పోస్ట్ మటన్ నివేదిక ఆధారంగా, వచ్చిన సమాచారాన్ని పై అధికారులకు తెలియపరుస్తానని తెలిపారు. ఇలాంటి హృదయ విదారక ఘటన చోటు చేసుకున్న డిఇఓ పాఠశాల ప్రాంగణానికి రాకపోవడం మండల అధికారిని పంపించి దాటవేసే సమాధానాలు చెప్పడం హాస్యాస్పదంగా మారింది.

### విద్యార్థి, కుల సంఘాలు

ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు పాఠశాల ముందు నిరసన తెలుపుతూ విద్యార్థి కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించి పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.





## బాధిత కుటుంబానికి

## అల్లం బాలిరెడ్డి ఆర్థిక సహాయం

గీసుగొండ జులై 29 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మరియాపురం గ్రామానికి చెందిన తుమ్మ శౌరెడ్డి అనారోగ్య కారణాల చేత సోమవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న ప్రజా సేవకులు,మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి శౌరెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటారెడ్డి జోజిరెడ్డి,ప్రధాన కార్యదర్శి కౌడగాని మోహన్ రావు, రఘుసాల నర్సింగరావు, కౌడగాని బాలరాజు,గంట రవిశంకర్ కౌడగాని రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం నూతన సిఐకి

## ఘన స్వాగతం పలికిన వాడ బలిజ సేవా సంఘం



వెంకటాపురంనూగూరు జులై 29 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా బాధ్యత స్వీకరించిన సిఐ ముత్యం రమేష్ కి తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో శాలువతో సత్కరించి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం ఈ కార్యక్రమంలో తెలంగాణ వి బి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్, అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు, ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య, రాష్ట్ర నాయకులు అల్లి సూరిబాబు, సీనియర్ నాయకులు అల్లి నాగేశ్వరరావు, యువ నాయకులు కొక్కూరి ముత్యాలరావు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గగ్గూరి రమేష్, వెంకటాపురం మండల అధ్యక్షులు బొల్లె సునీల్, వాజేడు మండల అధ్యక్షులు గార నాగార్జున్ , వాజేడు మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, కోశాధికారి పానెం సురేష్, వెంకటాపురం అధికార ప్రతినిధి వాదం సుధాకర్, ఉపాధ్యక్షులు సుగంధపు సాంబశివరావు, కొప్పుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు డెక్క శేఖర్, బొల్లె మల్లికార్జున్, తోట సతీష్ ,డర్ర గోపి,డర్ర చంటి, ఎర్రాల కన్నయ్య, పాల్గొన్నారు

## నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు

## సద్వినియోగం చేసుకోవాలి : పశువైద్యాధికారి రాజశేఖర్



తాడ్వాయి జూలై 29మేజర్ న్యూస్ సూర్య : నీలి నాలిక వ్యాధి నివారణ టీకాలు గొర్ల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి రాజశేఖర్ అన్నారు.మంగళవారం మండలంలోని నర్సింగాపూర్ లో నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రనగర్,నర్సింగాపూర్ లో 800 గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేశారని. టీకాలు వేయించుకోవడం వల్ల గొర్లకు సొల్లు, పారుకోవడం రోగాలు రాకుండా ఎంతగానో ఉపయోగపడుతయని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ పి ప్రసన్న వెటర్నరీ అసిస్టెంట్ రాజు, అటెండర్ శ్రీనాథ్ ,గోపాలమిత్ర రాంబాబు గొర్ల కాపర్లు చింతల అశోక్, కొమురయ్య, కుమారస్వామి,ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగులపంచమి

**లక్ష తమలపాకులతో ప్రత్యేక అలంకరణ**

**పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్న మహిళలు**

**ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**ఉదయంనుండే ప్రత్యేక అభిషేకాలు,పూజలు**

మొదటి పేజీ తరువాయి..

ప్రత్యేకంగా అలంకరిం చినట్లు తెలిపారు.ఉదయం నుంచే స్వామివారికి పలు రకాల అర్చనలు అభిషేకాలు నిర్వహించామని అన్నారు.చుట్టుపక్కల ఉన్నటువంటి వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు ఉదయం నుంచే నాగ దేవతలను దర్శించుకుని,పుట్టలో పాలు పోసి,పసుపు కుంకుమ వేసి పూజలు నిర్వహించి,తమ మొక్కులు చెల్లించుకున్నారని అన్నారు. ఎవరికైనా దోషాలు, సంతాన, వివాహ సమస్యలు ఉంటే నాగేంద్ర స్వామిని దర్శించుకుంటే సమస్యలు తొలగిపోతాయని ఆయన అన్నారు.కాగా ఆలయంలో జిల్లా పంచాయతీ అధికారి వేదవతి,గీసుగొండ ఎంపీడీవో పాక శ్రీనివాస్ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు.







## ప్రభుత్వ న్యాయవాది

## బొట్ల సుధాకర్‌కు ఘన సన్మానం

### కాంగ్రెస్ శ్రేణులు నుంచి ప్రశంసలు



రేగొండ, జులై 29, మేజర్ న్యూస్ (సూర్య) : భూపాలపల్లి జిల్లా కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రేగొండ వాసి బొట్ల సుధాకర్కు మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఘన సన్మానం నిర్వహించారు. స్వయం కృషితో న్యాయ విద్యను అభ్యసించి, దళిత కుటుంబంలో పుట్టి అంకితభావంతో న్యాయరంగ సేవలందిస్తూ ప్రభుత్వ న్యాయవాది స్థాయికి ఎదగడం ప్రోత్సాహకరమైన పరిణామం అని పీఏసీఎస్ చైర్మన్ విజ్జన్ రావు ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. న్యాయరంగంలో సుధాకర్ సాధించిన స్థానం యువతకు ప్రేరణనిచ్చే విధంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మోడెం ఉమేశ్ గౌడ్, రేగొండ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నాయకులు మైస భిక్షపతి, ముద్దమల్ల రవి, మేకల భిక్షపతి, ఐలి శ్రీధర్ గౌడ్, గండి తిరుపతి, ఎండీ తాజొద్దీన్, కటకం సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య

### ప్రభుత్వ బడికి వాటర్ ట్యాంక్ బహూకరణ

వర్ధన్నపేట జూలై 28 మేజర్ న్యూస్ సూర్య:వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంచినీటి అవసరతల నిమిత్తం గ్రామ వాస్తవ్య లు చేన్న ప్రవీణ్ కుమార్, బొజ్జ సురేందర్, నోముల శ్రీనివాసులు మంగళవారం 1000 లీటర్ల సామర్థ్యం కలిగిన సింటెక్ వాటర్ ట్యాంకును పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదువుకునే పేద విద్యార్థుల కోసం దాతలు ముందుకు వచ్చి మౌలిక సౌకర్యాల కల్పన కోసం కృషి చేయాలని కోరారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గ్రామస్తులు ముందుకు వచ్చి తోచిన విధంగా సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తప్పకుండా తాము చదువుకున్న పాఠశాలకు తోడ్పాటు అందించి సహకరించాలన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యులా బ్యాట్రిస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు సంబంధించిన మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం సహకారం అందించాలని కోరారు. విద్యార్థుల్ని మరింత ప్రయోజకులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి రాజకుమారి, ఎండి రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, గుడికందుల సురేష్, గాయల సుమన్, తదితరులు పాల్గొన్నారు.



# సర్కిల్ కార్యాలయంలో మరమత్తు పనులు చేపట్టండి

### నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ టౌన్, జూలై 29, మేజర్ న్యూస్: కాశి బుగ్గ సర్కిల్ కార్యాలయం లో మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని నగర మేయర్ గుండు సుధా రాణి అధికారులను ఆదే శించారు. మంగళవారం కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయం ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యాలయంలో గల వివిధ విభాగాల ఛాంబర్ లను తిరిగి నిర్వహిస్తున్న విధి నిర్వహణను సిబ్బందిని అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్యాలయ పై ఫ్లోర్ కు వాటర్ ప్రూఫ్ నిర్వహించాలని తగినంత లైటింగ్ సదుపాయం ఉండేవిధం గా చూడాలని రికార్డ్ రూమ్ ను పరిశీలించి మాట్లాడుతూ దస్త్రాల పైన దుమ్ము ధూళి పేరుకుపోయి ఉందని సానిటేషన్ సిబ్బందితో శుభ్రం చేయించి ర్యాక్ లలో వరుస క్రమం లో అమర్చాలని రికార్డు రూమ్ లో ఉన్న వాష్ రూమ్ కు మరమ్మత్తులు చేయించాలని ఈ ఈ ని ఆదేశించారు. సర్కిల్ పరిధి లో పేరుకు పోయిన ఉన్న ఆస్తి, నీటి పన్ను లను వసూలు చేయాలని రెవెన్యూ అధికారులనకు సూచించారు. కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్ ను కొనుగోలు చేయాలని కార్యాలయం ముందు భాగంలో దెబ్బతిన్న డ్రైనేజీని భాగాన్ని పునరుద్ధరించి ఆ ప్రాంతంలో గ్రీనరీ ఏర్పాటు చేయాలని హార్టికల్చర్ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఈ ఈ శ్రీనివాస్, ఎం.హెచ్.ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, ఏ సి పి లు ఖలీల్, శ్రీనివాసరెడ్డి, ఆర్ఓలు శ్రీనివాస్ , షహజాది బేగం , సూపరిండెంట్ హాబిబ్, ఏ ఈ లు నరేష్, హాబిబ్, ఆర్ఐలు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి

### విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు, సూర్యప్రతినిధి జులై 29 (మేజర్ న్యూస్): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి నిర్వహించారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీ హాస్టళ్లను సందర్శిస్తున్నామని, హాస్టల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో బోర్ల మంజూరు అసలైన లబ్ధిదారులకు అందించామని అన్నారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మించాలని సభ్యులు కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని సభ్యులు కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరగా, రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి భారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, డ్రగ్స్ నిర్మూలనకై అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే పాత నేరస్తులపై గట్టి నిఘా




ఉంచాలని కలెక్టర్ అన్నారు. డిఎస్పి కిషోర్ కుమార్ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, మున్సిపల్ కమిషనర్ సంపత్,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జొన్న రవి, సునర్కని రాంబాబు, మురకుంట్ల నరేందర్, చింత కృష్ణ, బానోతు రాము నాయక్, తహసీల్దార్లు, జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జులై 29, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని కె.జి.బి.వి, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ కె.జి.బి.వి లోని విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు.ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క చదువు పై ప్రత్యేక దృష్టి సారించి తగిన శ్రద్ధతో చదువు నేర్పించాలని అన్నారు.విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభా పాటవాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సిలబస్ ను షెడ్యుల్ వారిగా పూర్తి చేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని అన్నారు. అవసరమైన పరిక్షలు నిర్ణీత సమయంలో నిర్వహించి వారి లోని సృజనాత్మకతను వెలికి తీయాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల యొక్క పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలన్నారు. వంటశాలను, స్టోర్ గది





ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని, వేడి వేడిగా పరిశుభ్రమమైన భోజనాన్ని అందించాలని అన్నారు. స్టోర్ గదిని పరిశీలించి విద్యార్థులకు స్వచ్ఛమైన కూరగాలతో వంట వండిపెట్టాలని, కుళ్ళిన పదార్థాలు ఉంటె అట్టి వాటిని తీసివేయాలని ఎట్టి పరిస్థితుల్లో అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు.అనంతరం ఇందిరానగర్ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాలను, అంగన్ వాడీ సెంటర్ ను తనిఖీ చేసి విద్యార్థుల బోజనాన్ని స్వయంగా రుచి చూసి పరిశీలించారు. విద్యార్థులకు వేడి వేడి గా రుచికరమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, విద్యా ప్రమాణాలు, వసతుల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల సంఖ్య, వసతులు, విద్యా ప్రమాణాలు వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట డి.ఈ.ఓ. డా. రవీందర్ రెడ్డి, కె.జి.బి.వి ప్రిన్సిపాల్, అంగన్ వాడీ టీచర్ తదితరులు ఉన్నారు.



# పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### పరకాల పురపాలక సంఘం లో నూతన జెసిపి, స్వచ్ఛ ఆటోలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, జూలై 29, మేజర్ న్యూస్ సూర్య: ప్రజల సహకారంతోనే పరకాల పట్టణ అభివృద్ధి సాధ్యమని, గత పాలకుల వైఖరి వల్ల పరకాల పట్టణం నిరాధారణకు గురైందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణం నందు ఒక జె సి బి,6 స్వచ్ఛ ఆటోలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , అధికారులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను అధికారులతో కలిసి సందర్శించారు. మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకాల సందర్శన స్టాల్ ను పరిశీలించారు.అంతకముందు వన



మహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం మున్సిపల్ కార్మిక సిబ్బందికి బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన పరకాల గత పాలకుల వైఖరి వల్ల నిరాధారణకు గురైందని అన్నారు. పరకాల పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కృషి చేస్తున్నానన్నారు.పరకాలలో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేయబోతున్నామని, త్వరలో సెట్విన్ రాబోతుందని పేర్కొన్నారు. టి యు ఎఫ్



ఐ డి సి నిధులతో డిపిఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే నలభై కోట్లతో డ్రైనేజీ, దాదాపు 11 కోట్లతో రోడ్ల అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజల సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలు పరిశుభ్రత పాటించి పారిశుద్ధ్యంను పరిష్కరించడంలో భాగస్వాములు కావాలన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కమిషనర్ కె .సుష్మ , పరకాల మున్సిపల్ అధికారులు , ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్డి ఆర్ఎఫ్ అప్రమత్తతతో జిల్లా యంత్రాంగం పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 29,మేజర్ న్యూస్ (సూర్య): ఎన్డి ఆర్ఎఫ్ అప్రమత్తతతో జిల్లా యంత్రాంగం పనిచేయాలనిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.అనిల్ కుమార్ ల తో కలిసి ఎన్ డి ఆర్ ఎఫ్ (జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం) అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ సమావేశంలో విపత్తు నిర్వహణ, తక్షణ చర్యలు, సహాయ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో ప్రకృతి విపత్తులు, ముఖ్యంగా వరదలు, భూకంపాలు, తుపాన్లు వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యల గురించి వివరంగా చర్చించారు. ఎన్ డి ఆర్ఎఫ్ బృందం విపత్తు సమయంలో ప్రజలను రక్షించే విధానాలు, సహాయ చర్యలు, అత్యవసర సేవల అందుబాటును మెరుగుపర చడం, విపత్తు నివారణ చర్యలపై ప్రస్తుత పరిస్థితులను సమీక్షించింది. అలాగే, మునుపటి అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, విపత్తు నిర్వహణలో మెరుగైన విధానాలను అమలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో అధికారుల సమన్వయం అత్యంత కీలకమని, విపత్తు సమయంలో వేగంగా స్పందించే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు, అప్రమత్తతతో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం త్వరలో జిల్లాలో విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్ (అభ్యాసం) నిర్వహించనున్నట్లు ప్రకటించింది.



ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో 20 మందితో కూడిన ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది ఈ రోజు నుండి ఆగస్ట్ 14 వ తేదీ వరకు మునిసిపాలిటీలలో,



గ్రామాలలో అవేర్ నేస్ కార్యక్రమాలు నిర్వహిస్తారని వాలంటీర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఇందులో పాల్గొని ఏదైనా విపత్తు సమయంలో తక్షణ సహాయం పై శిక్షణ ఇస్తారని అన్నారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, జెడ్.పి. సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, జిల్లా అధికారులు, ఇన్స్పెక్టర్ భూపేంద్ర కుమార్, ఎ.ఎస్.ఐ. ప్రదీప్ కుమార్, నరేందర్ సింగ్, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, పంచాయతీ రాజ్, మునిసిపల్, విద్యుత్, రోడ్లు-భవనాలు, తాగునీరు తదితర శాఖల అధికారులు, కలెక్టరేట్ ఎ.ఓ పవన్ కుమార్ సమావేశంలో పాల్గొన్నారు.



# మలేరియా డెంగ్యూ వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి

### ఫ్రైడే - డ్రై డే పక్కగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



వెంకటాపూర్(రామప్ప) జులై 29 మేజర్ న్యూస్ సూర్య : వర్షాకాలంలో వచ్చే మలేరియా,డెంగ్యూ వ్యాధుల నియంత్రణపట్ల ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఆకస్మిక తనిఖీచేశారు.ఈసందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్ వార్డును సందర్శించి చికిత్స పొందుతున్న పేషంట్లను వైద్యాధికారులు అందిస్తున్న సేవలు ఎలా ఉంటున్నవని అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ అవుట్ పేషంట్ వైద్య సేవలకు రోజుకు ఎంతమంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని, డ్రగ్స్టోర్లో అన్ని రకాలమందులుఅందుబాటులో ఉంచుకోవాలని,లేని యెడల జిల్లాకార్యాలయానికి ఇండెంట్ పెట్టి సమకూర్చు కోవాలని ఫార్మాసిస్టుకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో మానవ వనరుల కొరత ఏమైనా ఉన్నాయా అని డాక్టర్ను అడిగి తెలుసుకోనగా, ల్యాబ్ టెక్నీషియన్ ఖాళీగా ఉందని తెలిపారు. త్వరలోనే ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రిషిత ఆయుష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పాషా,పి హెచ్ ఎన్ శోభ,హెల్త్ సూపర్వైజర్ పుష్పకుమారి,ఫార్మసి ఆఫీసర్ రాజమణి,స్టాఫ్ నర్స్ మునెమ్మ రజిత,ఆరోగ్య కార్యకర్తలు,ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ 930 పి రోడ్డు విస్తరణలో నష్టపోయిన రైతులకునష్టపరిహారం ఇవ్వాలి

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి

### తహసిల్దార్ కి వినతిపత్రంఅందజేసిన రైతులు



నెల్లికుదురు జులై 29 మేజర్ న్యూస్(సూర్య) : ఎన్ హేచ్930పి రోడ్డు భూ విస్తరణలోభాగంగా నష్టపోయిన రైతులకునష్ట పరిహారం అందివ్వాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్లయాదవరెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నేషనల్ హైవే రోడ్డు భూవిస్తరణలో నష్టపోయిన రైతులు వారికి నష్టపరిహారం కిందఎకరానికి 30 లక్షలు అంది ఇవ్వాలని తాసిల్దార్ చందా నరేష్ కి వినతిపత్రం అందజేశారు.అనంతరంయాదవరెడ్డి మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భూమి కోల్పోయిన రైతులఎకరం భూమికి30 లక్షలు ఇవ్వాలని, ఇవ్వనట్లయితే వారి భూమి ఎంత ఉందో అంత వేరే వద్దఇచ్చే ఏర్పాట్లు చేయాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలోజైపాల్ రెడ్డి,హేమలత,మైసాలు, సంపత్,గంగయ్య,వెంకట్ రెడ్డి,మల్లారెడ్డి,వెంకన్న,మల్లయ్య,ఎల్లయ్య, మంచాల కుమారు, హరీష్, దొంతుల అశోక్ తదితరులు ఉన్నారు.

# మరుగుదొడ్లు ఇంత అద్వాన్నంగా ఉన్నా పట్టించుకోరా



**విద్యార్థినిల పరిస్థితి దయనీయంగా ఉంది**

**మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం కూడా అందడం లేదు**

**శిలాఫలకాలకే పరిమితం అవుతున్న స్థానిక ఎమ్మెల్యే**

**విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**గణపురం ఆస్పత్రిలో 24 గంటల సేవలు అందేలా చూడాలి**

**ప్రభుత్వం స్పందించకపోతే జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం**

**భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**


**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి**



గణపురం, జులై 29 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మోడల్ పాఠశాలలో మరుగుదొడ్లు ఇంత అద్వానంగా ఉన్న అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోరా అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి లు అన్నారు. మంగళవారం మండలంలోని గాంధీనగర్ జ్యోతిబాపూలే, మండల కేంద్రంలోని పి ఎం శ్రీ ఆదర్శ పాఠశాల బీసీ బాలికల వసతిగృహం కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వారు సందర్శించారు. మొదట గాంధీనగర్ జ్యోతిబాపూలే వసతి గృహం సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించారు మధ్యాహ్న భోజన నాణ్యతను తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను సమస్యలడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం బీసీ బాలికల వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య భోజనం మెనూ వివరాలను గండ్ర దంపతులు ఆరతీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా మోడల్ పాఠశాలలో మరుగుదొడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని మధ్యాహ్న భోజనం



సరిగా లేదని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి మరుగుదొడ్లు పనిచేయకపోవడంతో ముఖ్యంగా 200 మందికి పైగా ఉన్న విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. పాఠశాల అభివృద్ధి పేరుతో ఒకే చోట రెండు శిలాఫలకాలు వేసిన స్థానిక ఎమ్మెల్యే కనీసం పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకపోవడం దారుణమన్నారు. బాలుర మరుగుదొడ్లకు తలుపులు కూడా లేవని విద్యార్థిని విద్యార్థులు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి దాపురించిందన్నారు.



ఎమ్మెల్యే సొంత మండలంలోనే ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల పరిస్థితి ఇంత దారుణంగా ఉందన్నారు. గత వారం తమ పార్టీ నాయకులు మోడల్ పాఠశాలను సందర్శించి మరుగుదొడ్ల పరిస్థితి పై ఆరా తీశారని స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేసిన పట్టించుకోలేదని దీంతో తామే మోడల్ పాఠశాలను సందర్శించడం జరిగిందన్నారు. ఇక్కడి పరిస్థితులు ఎంతో అధ్వానంగా ఉన్నాయని పేద విద్యార్థులకు కనీస వసతులు కూడా కల్పించలేని పరిస్థితిలో ప్రజా ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. పాఠశాలల కాంప్లెక్స్ కు వచ్చే ప్రధాన రహదారి గుంతల మయమై నడవలేని స్థితిలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు పట్టించుకోలేదని అన్నారు. రోడ్డుకు శిలాఫలకం వేసి రెండేళ్లు కావస్తున్నా పనులు ప్రారంభించలేదని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మోడల్ పాఠశాల మరుగుదొడ్లపై స్పందించకపోతే జిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తామే మరమ్మతులు చేపడతామని గండ్ర దంపతులు అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ను ఆస్పత్రి నిర్వహణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గణపురం ఆస్పత్రిని 24 గంటల వైద్యశాలగా అభివృద్ధి చేయాలని అదనంగా వైద్యులను సిబ్బందిని నియమించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి గణపురం మాజీ పీ ఏసిఎస్ అధ్యక్షులు పోరెడ్డి పూర్ణ చంద్రా రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి గౌడ్ గంజి జన్నయ్య కర్కపల్లి మాజీ సర్పంచి పెంచాల రవీందర్, మాజీ ఎంపీటీసీ మందల అశోక్ రెడ్డి కొండాపూర్ మాజీ సర్పంచ్ లు గంధం ఓధాకర్ రామంచ భద్రయ్య, ఆకుల తిరుపతి,శ్రీపెల్లి రామణాచారి, పాసికంటి రామకృష్ణ చాడా క్రిష్ణ స్వామి, హఫీజ్ , మంగ రాజు తదితరులు పాల్గొన్నారు.



# పాలంపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆకస్మిక తనిఖీ

**ఈ విద్యా సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**



వెంకటాపూర్(రామప్ప) జులై 29 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నామని, జిల్లా యంత్రాంగం తరపున ఎటువంటి సహకారమైన అందిస్తామని, ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను ఆశిస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ 9వ, 10 వ తరగతి విద్యార్థుల





పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ లను పరిశీలించి, విద్యార్థులకు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులు ఉత్సాహంగా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చేశారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని ఆరా తీశారు. ప్రభుత్వ బడులలో మెరుగపడిన సదుపాయాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి వివరిస్తూ, విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా జరిగేలా చొరవ చూపా లన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో మధ్యాహ్నం భోజనం అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియో గించాలని పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదని, బడి వయసు పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలు చేర్పించాలని తెలిపారు. విద్యార్థుల పఠన సామర్థ్యం, ఆరోగ్యంపట్ల ఉపాధ్యా యులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరుచూ బడికి గైర్హాజర్ అయ్యే విద్యార్థులను గుర్తిస్తూ, క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రామప్ప రిజర్వాయర్ ను పరిశీలించిన కలెక్టర్ పాలంపేటలోని రామప్ప రిజర్వాయర్,తూమ్ ను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ ప్రభాకర్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ రాజి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

### ఫెర్టిలైజర్ దుకాణాల్లో నిబంధనలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

వెంకటాపూర్(రామప్ప)జులై 29 మేజర్ న్యూస్ సూర్య: ఎరువుల దుకాణాదారులు కృత్తిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హెచ్చరించారు.మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోడౌన్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పురుగుమందులు రైతులకు సరిపడ అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతిరోజూ స్టాక్ వివరాలను వ్యవసాయ శాఖ వారికి తెలపాలని, రిజిస్టర్ లు





సక్రమంగా పాటించాలని సూచించారు.దుకాణదారులు ఏ రైతుకు ఎంత పరిమాణం లో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు నానో యూరియా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం. శైలజ, ఏ ఈ ఓ లు సుకుమార్, సునీల్,మహి పవన్, పి ఏ ఎస్ సీఈఓ శంకరయ్య, రమేష్, రైతులు ఐలయ్య, రజినీకర్, సురేష్ తదితరులు ఉన్నారు.

# ప్లాస్టిక్ సంచుల కు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేబుల్ సంచులు

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### 59 వ డివిజన్ లో క్షేత్ర స్థాయిలో శానిటేషన్ పరిశీలన లు

### వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అవగాహన ర్యాలీ

హనుమకొండ, జూలై 29, మేజర్ న్యూస్ సూర్య: ప్లాస్టిక్ సంచుల కు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేబుల్ సంచులను వినియోగించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగం గా హన్మకొండ పరిధి 59 వ డివిజన్ లో మంగళ వారం నిర్వహించిన శానిటేషన్ కార్యక్రమంలో భాగం గా నిర్వహించిన ర్యాలీ లో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 59వ డివిజన్ లో గల ఎక్సైజ్ కాలనీ, రైతు బజార్ మార్కెట్ ను ప్లాస్టిక్ రహిత మార్కెట్ గా తీర్చిదిద్దాలని వర్నరెబుల్ పాయింట్ల లో చెత్త కనిపిస్తే జవాన్లకు పెనాల్టీ లు తప్పవని హెచ్చరించారు. హార్టికల్చర్ విభాగానికి సంబంధించి రాజీవ్ కాలనీ పార్క్, కనకదుర్గ కాలనీ పార్కులను కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి అధికారులకు సూచనలు చేస్తూ పార్కులను సిబ్బంది సక్రమం గా నిర్వహించాలని, సానిటరీ ఇన్స్పెక్టర్లు



జవాన్లు క్షేత్రస్థాయిలో ఎవరైనా సానిటేషన్ ఉల్లంఘనలకు పాల్పడితే పెనాల్టీలు విధించాలని, ఎక్సైజ్ కాలనీ మార్కెట్ ను ప్లాస్టిక్ రహిత మార్కెట్ గా తీర్చిదిద్ది ఈ ప్రాంతంలో బయో డిగ్రేబుల్ ఉత్పతులకు అమ్మకానికి సంబంధించిన అవుట్ లెట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఇంటి నుండి వంద శాతం చెత్త సేకరణ చేయాలని ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా బయో డిగ్రేబుల్ సంచులను వినియోగించేలా చూడాలని తెలిపారు. డివిజన్ లో చెత్త లేకుండా ఎప్పటికపుడు తొలగించేలా ప్రణాళిక బద్దంగా కార్యాచరణతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. వంద శాతం పారిశుధ్య సిబ్బంది విధులకు హాజరు అయ్యేలా చూడాలని, యాజమాన్యాలు నిర్మాణ సంబంధ వ్యర్థాలు తొలగించకుంటే జరిమానా విధించాలని, జరిమానాలు విధించని జవాన్ల పైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హార్టికల్చర్ విభాగానికి సంబంధించి పార్కులను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని ,స్థానికుల ఫిర్యాదు మేరకు డివిజన్ లో ఉన్న మూడు ఖాళీ స్థలాలను పరిశీలించి వాటికి ఫెన్సింగ్ ల ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ ,సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు ,హెచ్ ఓ రమేష్, డి ఈ సారంగం తదితరులు పాల్గొన్నారు





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



పరకాల, జూలై 29, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలో పలువురు లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి గురించి లబ్ధిదారులు, అధికారులతో కలెక్టర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. అదేవిధంగా సైడ్ డ్రైనేజీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కే నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, పురపాలక కమిషనర్ సుష్మ, ఎంపీడీవో ఆంజనేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుకు

## అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, జూలై 29, మేజర్ న్యూస్ సూర్య: ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి, జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు హైదరాబాద్ లోసమావేశం నిర్వహించి జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల పురోగతిపై సమీక్షించి తగు దిశా నిర్దేశం చేసిన నేపథ్యంలో ఆయా పనులను వేగవంతంగా పూర్తి చే యాలని ఆదేశించారు. వరద ముంపునివారణలో భాగంగాకాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ వద్ద నిర్మిస్తున్న నది నాలా పనులను త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, కెయంటీపీలో వన మహోత్సవంలో భాగంగా పచ్చ దనం పెంచుటకు పెద్ద ఎత్తున మొక్కలను నాటాలని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డి ఆర్ డి ఎ ల ఆధ్వర్యంలో ఉన్న మహిళా సంఘాల మహిళలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ కల్పించుటకు చర్యలు తీసుకోవాలని జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయుటకు అవసరమైన చర్యలలో వేగం పెంచాలన్నారు. భద్రకాళి పూడికతీత పనులపై సంబంధిత అధికారులు చొరవ చూపాలని పేర్కొన్నారు. నేషనల్ గ్రీన్ఫీల్ హైవే నిర్మాణంలో భూ నిర్వాసితులకు పరిహారం త్వరితంగా చెల్లించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి కెఎంటిపి జోనల్ మేనేజర్ స్వామి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, కుడా పిఓ అజిత్ రెడ్డి, సంబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరం

### స్కానింగ్ సెంటర్ లపై ఆకస్మిక తనిఖీ చేపట్టాలి

### వైద్యాధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, జూలై 29, మేజర్ న్యూస్ సూర్య: మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం–1994 పై నిర్వహించిన సమీక్షలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డిసిపి రాజమహేంద్ర నాయక్ లు వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున రావు మాట్లాడుతూ జిల్లాలో 30 స్కానింగ్ సెంటర్ లు పనిచేస్తున్నాయన్నారు. నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, బోర్డ్ ప్రదర్శించక పోయిన, వాటిపై స్కానింగ్ ధర లు పేర్కొనక పోయినా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేగాక స్కానింగ్ సెంటర్ లో మొదటి సారి తప్పు చేస్తే 10వేల జరిమానా తో పాటు 1సంవత్సరం జైలు శిక్ష, రెండవసారి తప్పు చేస్తే 50 వేలు జరిమానా 3 సంవత్సరం లు జైలు శిక్ష, మూడవసారి తప్పు చేస్తే 2లక్షలు జరిమానా తో పాటు 5సంవత్సరం లు జైలు శిక్ష ఉంటుందని తెలిపినట్టు తెలిపారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు స్కానింగ్ సెంటర్ లపై పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీస్ అధికారులు నిఘా పెంచాలన్నారు.ప్రధానంగా పాలకుర్తి వంటి మారుమూల ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలన్నారు.ఆయుర్వేదిక్ మందులు విక్రయాలలో వైద్యులు ఉండాలని, అనుమతి పొందాలన్నారు.గైనకాల జిస్ట్, రేడియాలజిస్ట్ వైద్యు లు స్కానింగ్ సెంటర్ లలో విధులు నిర్వహించాలన్నారు.ప్రతి ఒక్కరికి ఒక రిపోర్ట్ ఫామ్-ఎఫ్ ద్వారా ప్రతి నెల 5వ తేదీన అందజేయాలన్నారు. స్కానింగ్ వివరాల నివేదికలను ఆన్లైన్ చేయాలన్నారు. సమీక్ష సమావేశంలో ఎం సి హెచ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్, టిబి ప్రాజెక్టు ఆఫీసర్ కమలహాసన్, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ స్వర్ణకుమారి, ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీలు

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్

సంగెం, జూలై 29 (మేజర్ న్యూస్ సూర్య): విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయా విభాగాల సిబ్బందిని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద హెచ్చరించారు. మంగళవారం సంగెం మండల కాపుల కనపర్తి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందుతున్నటువంటి సేవల గురించి ఆరా తీశారు. ప్రజలకు అవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు.ఆస్పత్రిలో ఉన్నటువంటి మందులను తనిఖీలు చేయగా గడువు తీరిన మందులు ఉండడంతో పల్లె డాక్టర్ ను ప్రశ్నించారు. వైద్యులు ఆలస్యంగా రావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు ఆసుపత్రికి వచ్చిన రోగులతో వైద్య సేవ సక్రమంగా అందుతున్నాయ అని అడిగి తెలుసుకున్నారు వైద్య సిబ్బంది డాక్టర్ ఏఎన్ఎంలకు షోకాష్ నోటీసులు జారీ చేయాలని డీఎంహెచ్వో ఆదేశించారు వైద్య సిబ్బంది సమయపాలన తప్పనిసరి పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రోగుల పట్ల స్నేహపూర్వకంగా ఉండాలని ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణీలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సహజ కాన్పులు అయ్యే విధంగా వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు గర్భిణులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, గ్రామంలో ఆరోగ్య సిబ్బంది అప్రమత్తగా ఉండాలని, జ్వర బాధితులను గుర్తించి ఆరోగ్య కేంద్రానికి పంపాలని సూచించారు. చిన్నచిన్న సమస్యలకు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించడం ద్వారా ఆర్థిక భారం పెరుగుతుందని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజలకు ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



ఇందిరమ్మ ఇల్లు తనిఖీలు.

నిరుపేదలకు ఆవాస సదుపాయం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'ఇందిరమ్మ' పేరిట ఇళ్లు నిర్మించనున్న విషయం తెలిసిందే. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం ఇంటింటి సర్వే నిర్వహించింది. పథకం లబ్ధిదారులు అందుబాటులో ఉన్న స్థలంలోనే రూ.5 లక్షలతో అందంగా ఎలా ఇంటినీ కట్టుకోవాలో గ్రామాల వారిగా ప్రజలకు సూచించారు.మండలంలోని గవిచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ తనిఖీలు చేశారు. ఇండ్ల నిర్మాణానికి కంకర కోసం కూపన్లను ఇవ్వడాన్ని ఆరా తీశారు. ఇళ్లను నిర్మించుకునేందుకు వీలుగా లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ పద్ధతుల్లో ఇంటి పనులు చేపడితే రూ.5 లక్షలతోనే పూర్తి చేయొచ్చునని అధికారులకు ప్రజలకు సూచించారు. పునాది నిర్మాణం పూర్తయ్యాక లబ్ధిదారుల ఖాతాలో రూ. 1 లక్ష జమ చేస్తారు.గోడ నిర్మాణం పూర్తయిన తర్వాత రూ. 1.25 లక్షలను స్లాబ్ నిర్మాణ సమయంలో లబ్ధిదారులకు రూ. 1.75 లక్షలు ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత లబ్ధిదారులకు రూ. 1 లక్ష ఖాతాలో జమచేస్తారు. ఈ విధంగా ఇంటి నిర్మాణం పూర్తయ్యేనాటికి ఇక్కో లబ్ధిదారుని ఖాతాలో రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామిరెడ్డి ఎంపీడీవో రవీందర్ పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్ ఇండ్ల లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.





# దేశ భవిష్యత్తు దిశను మార్చేది విద్యనే

### జిల్లాలో ఉత్తమ పిఎంశ్రీ స్కూల్ గా

### బండారుపల్లి, టి.జి.మోడల్ స్కూల్ ఎంపిక

### శిలాఫలకం ఆవిష్కరణ: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జూలై 29 (మేజర్ న్యూస్): దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం బండారుపల్లి, టి.జి.మోడల్ స్కూల్ పి.యం.శ్రీ. తెలంగాణ మోడల్ స్కూల్ జిల్లాలో ఉత్తమ పి.యం.శ్రీ స్కూల్ గా ఎంపిక కావడం వలన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో కలసి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ





సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య పట్ల సానుకూల శక్తితో ముందుకు వెళ్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఎదగడానికి అదేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్ కావాలన్నా మంచి కలలను కనాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థి, విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం ఉందని, ప్రతి విద్యార్థి శ్రద్ధ, నిబద్ధత, క్రమశిక్షణతో ఎన్ని సమస్యలు వచ్చిన వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూడా మీపై ఉందని విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ తెలిపారు. పాఠశాల కోసం విడుదలైన నిధులను విద్యార్థులు చదువులో అత్యున్నత ప్రతిభ ప్రదర్శించడానికి, సృజనాత్మక పెంపొందించుకోవడానికి ఉపయోగించు కోవాలని కోరారు.

పి.యం.శ్రీ పథకంలో భాగంగా టి.జి., మోడల్ స్కూల్ కి విడుదలైన నిధులను పాఠశాల అవసరాలకు అత్యుత్తమంగా ఖర్చు చేసి జిల్లాలో ఉత్తమ పాఠశాలగా నిలిచినందుకు పాఠశాల ప్రిన్సిపల్ కి, అధ్యాపక బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా స్వయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉండడం వల్ల విద్యాశాఖకి అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని, ఇది మనలాంటి వెనుకబడిన ప్రాంతాలలో విద్యా అభివృద్ధికి, విద్యార్థులకి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పి.యం.శ్రీ పథకంలో భాగంగా పాఠశాలకు మంజూరు అయిన సంగీత పరికరాలను కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో కలసి విద్యార్థులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సింగారం దేవకి, మండల విద్యాధికారి తిరుపతి, జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ అర్షం రాజు, పాఠశాల అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్య పరిరక్షణ ప్రథమ ధ్యేయం

**మెరుగైన వైద్యం అందాలి**

**సీజనల్ వ్యాధుల నేపథ్యంలో మరింత అప్రమత్తం అవసరం**

**వైద్యధికారులతో రివ్యూ చేసిన కలెక్టర్**

**అనంతరం జీడికల్ హై స్కూల్, అంగన్వాడీ కేంద్ర పరిశీలన**

**కష్టపడి చదవాలని విద్యార్థులలో**

**ఉత్తేజం నింపిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**బ్లు టంగ్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్**

**జనగామ లోని ఫర్టిలైజర్ షాప్ తనిఖీ**



లింగాల గణపురం, జూలై 29, మేజర్ న్యూస్ సూర్య: ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించి మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత వైద్యాధికారుల మీద ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ఞ అన్నారు. మంగళవారం లింగాల గణపురం మండలంలో కలెక్టర్ పలు ఆకస్మిక తనిఖీలు చేశారు . ముందుగా పీహెచ్సీ ని సందర్శించి ఓపీ, అటెండెన్స్ తదితర రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. సీజనల్ వ్యాధుల మీద రివ్యూ తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాపిడ్ ఫీవర్ సర్వే త్వరగా పూర్తి చేయాలన్నారు.



సీజనల్ వ్యాధుల విషయం లో చిన్న పిల్లల కు సంబందించి మరింత అలర్ట్ గా ఉండాలని తెలిపారు.ప్రతీ ఓపి పెషేంట్ కి ముందస్తుగా పరీక్ష లు తప్పకుండ చేయాలన్నారు .డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య పరీక్ష లు జరగలన్నారు. ఫీవర్ సర్వే గురించి అక్కడి సిబ్బందిని అడిగి టీ హబ్ కి వెళ్లే ప్రతి శాంపుల్ కి సంబంధించి రికార్డు మైంటైన్ చేయాలని సూచించారు. టీబి ముక్త్ భారత్ అభియాన్ గురించి అడిగి తెలుసుకోని ఎక్స్ రే పరీక్షలు పెంచాలని సూచించారు. డెలివరీస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అయ్యే విధంగా చూడాలని అక్కడ సిబ్బందికి సూచించారు. అలాగే సాధారణ ప్రసవాలు పెంచాలని సూచించారు. క్లిష్టతరమైన డెలివరీలను ఎం సి హెచ్ సెంటర్ కి రిఫర్ చేయాలన్నారు. హెల్త్ సూపర్వైజర్ లింగాల ఘన్పూర్ గైర్హాజరు ను తీవ్రంగా పరిగణించి ఉద్యోగికి షోకాస్ నోటీసు ఇవ్వాలని డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. రోగుల ఆరోగ్యమే కాకుండా తమ ఆరోగ్యం కూడా కాపాడుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే ఎప్పటి కప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం జీడికల్ హై స్కూల్ ని సందర్శించి టీచర్ల అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. క్లాస్ ఎలా అవు తున్నాయి, సిలబస్ ఎక్కడి వరకు వచ్చిందని విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు.బాగా చదవాలని అన్ని సబ్జెక్ట్ ల మీద పట్టు సాధించాలన్నారు. సమయానికి పడుకొని ఉదయం త్వరగా లేచి ఇబ్బంది గా ఉన్న సబ్జెక్ట్ లను ప్రాక్టీస్ చేయాలని తెలిపారు.మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని,మెనూ ప్రకారం వండుతున్నారా లేదా అని అడిగి మంచిగా తినాలని, ఆరోగ్యంగా ఉండాలని, సీజనల్ వ్యాధుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. జ్వరం లక్షణాలు ఏమైనా ముందుగా తెలిస్తే వెంటనే పీహెచ్సీకి వెళ్లాలని తగు వైద్యం చేపించుకోవాలన్నారు.ప్రతిరోజు పాఠశాలకు రావాలని,ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదన్నారు.అనంతరం అంగన్వాడీ కేంద్రానికి కలెక్టర్ వెళ్లి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం అదే గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ శివారులో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బ్లు టంగ్ ( నీలి నాలిక వ్యాక్సినేషన్ )వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. పది రోజుల పాటు సాగే ఈ కార్యక్రమం లో 1,68,700 గొర్రెలకు టీకా వేయనున్నట్లు తెలిపారు. షీప్ సొసైటీ కి కావలిసిన కనీస అవసరాలను తీరుస్తామన్నారు. చివరగా జనగామ లోని ఆగ్రోస్ 3 ఫర్టిలైజర్ షాప్ ను సందర్శించి స్టాక్ రిజిస్టర్ అమ్మకాల రిజిస్టర్ ను పరిశీలించారు. ఎంత యూరియా నిల్వలు ఉన్నాయి, ఎంత అమ్మారు, ఇప్పటివరకు ఎంత అమ్మారు అని షాప్ యాజమని ని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. యూరియా అమ్మకం వివరాలు పక్కగా ఉండాలని, రైతు ఫోన్ నెంబర్ తో సహా అంత సమాచారం ఉండాలన్నారు. కార్యక్రమం లో వైద్య, విద్యా, పశు వైద్య అధికారి తదితరులు పాల్గొన్నారు





# కేంద్ర ప్రభుత్వం నుండి ఉత్తమగౌరవం అందుకున్న ఆదర్శ పాఠశాల

**మండల విద్యాశాఖ అధికారిరాందాసు**

**నాణ్యత ప్రమాణాలు,విద్యా విధానాలపరిగణలో ముందంజ**

నెల్లికుదురు జూలై 29 మేజర్ న్యూస్(సూర్య): నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నవేడుకలలో భాగంగా నెల్లికుదురు ఆదర్శ పాఠశాల ఉత్తమ గౌరవం అందుకుందని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాసుఅన్నారు. మంగళవారం మండలకేంద్రంలోనితెలంగాణ ఆదర్శ పాఠశాల జిల్లా స్థాయిలోనే ఉత్తమ పాఠశాలగా ఎంపికైనందుకు పీఎం శ్రీ పథకం కింద ఏర్పాటు చేసిన కార్యక్రమాలశిలాఫలకాన్ని మండల విద్యాశాఖ అధికారి




రాందాస్ ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ కలిసి ప్రిన్సిపల్ ఉపేందర్ రావు మాట్లాడుతూజాతీయ విద్యా విధానం 2020లో ప్రారంభమై నేటికి ఐదు సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుక లను కేంద్ర ప్రభుత్వం జరుపుతోందని అం దులో జిల్లా స్థాయిలోనే ఆదర్శ పాఠశాలకు ఉత్తమ పాఠశాల గా ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని అన్నారు.నాణ్యత ప్రమాణాలు విద్యా విధానానికిఅనుగుణంగాఅభివృద్ధి చర్యలు, విద్యార్థుల సాధన సాంకేతిక ప్రమాణాలు పరిగణలోకి తీసుకొని ఇవ్వబడింది అని అన్నారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



చిట్యాల, జులై 29 మేజర్ న్యూస్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనాలని డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో డి టి ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పెండింగ్ ఉన్నాయని గతంలో హామీ ఇచ్చిన పిఆర్సి రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని అన్నారు. గతంలో ప్రకటించిన విధంగా పిఆర్సిని అమలు, పెండింగ్ బిల్స్ విడుదల చేస్తామని నేటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోరుతూ తలపెట్టిన మూడు దశల పోరాట కార్యక్రమంలో రెండవ దశ కార్యక్రమమైన జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్, వీరేశం, సిహెచ్ సుదర్శన్, వెంకట్రాం, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలికల మహిళల హక్కులను కాపాడుకోవాలి




### మహిళా సాధికారత డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ అనూష

చిట్యాల, జులై 29 మేజర్ న్యూస్: సమాజంలో బాలికల, మహిళల హక్కులను కాపాడడుకోవడానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని మహిళా సాధికారత మిషన్ జిల్లా ఇన్చార్జ్ కోఆర్డినేటర్ అనూష అన్నారు. మంగళవారం మండలంలోని చల్లగరిగ గ్రామంలో అంగన్ వాడి కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా సాధికారత పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కేంద్ర సిబ్బంది అనూష, మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించిన అనంతరం మహళా సాధికారత ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ అనూష మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆడ పిల్లల రక్షణ విద్య కోసం బేటి బచావో బేటి పడావో పథకం ప్రారంభించారని చెప్పారు. బాలికల, అక్రమ రవాణా, బాల్య వివాహా నిషేధ చట్టం, మొబైల్ వాడటం, ఆడ పిల్లలపై లైంగిక వేధింపులు రోజురోజు కి ఎక్కువ అవుతున్నాయని పేర్కొన్నారు. సోషల్ మీడియా పట్ల జాగ్రత్త ఉండాలని వాట్సప్ ఇన్స్ టాగ్రామ్ లో ఫొటోస్ పెట్టడం వల్ల సైబర్ నేరగాళ్లు ఫోటో మార్ఫింగ్ చేస్తారని జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు ఆపద సమయంలో చైల్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ ని ఉపయోగించుకోవాలన్నారు. మహిళల హక్కులు,



ఆడ మగ సమానమేనని తల్లిదండ్రులు గమనించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని, లింగ వివక్షత చూపవద్దని, లింగ నిర్ధారణ చట్టం నేరమని, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్న తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకంను ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమం లో డి హెచ్ ఈ స్పెషలిస్ట్ మమత, హైస్కూల్ టీచర్లు శ్రీదేవి, రజిత, అంగన్ వాడీ టీచర్లు మహిళలు పాల్గొన్నారు.



## రైతులకు నానో యూరియా, నానో డిఏపి పై అవగాహన కార్యక్రమం

కాటారం, జూలై 29, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో రైతులకు నానో యూరియా, నానో డిఏపి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఏఓ, ఏడిఏ శ్రీపాల్, ఏఓ పూర్ణిమ హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ నానో యూరియా, నానో డిఏపి లతో ఎంతో ప్రయోజనం ఉంటుందని అన్నారు. పంట దిగుబడి గణనీయంగా పెరుగుతుందని అన్నారు. పోషకాల సమర్ధవంతంగా లభించడం వల్ల మెరుగైన మొక్కల పెరుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. నానో యూరియా వాడడంతో మొక్కలు మరింత సమర్ధవంతంగా గ్రహించబడతాయని తెలిపారు. నానో యూరియా వాడుకున్నట్లయితే నేల సారవంతం ఉంటుందని, రైతులకి తక్కువ ఖర్చులతో దిగుబడి సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. నానో యూరియా వాడడం వల్ల తక్కువ రవాణా ఖర్చులు తగ్గుతాయని, వాడడం సులభంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఏఈఓ అస్మా, రైతుల తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు లేక అంధకారంలో కాటారం ఎస్సీ కాలనీ



కాటారం, జూలై 29, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. గత కొన్ని రోజులుగా దీపాలు వెలగడం లేదని, ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని వాపోయారు. సంబంధిత అధికారులు స్పం దించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. స్థానిక ఎలక్షన్లో మా సమస్యలు పరిష్కరించిన వారికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని కాలనీవాసులు తెలిపారు.ఈ సందర్భంగా బొడ్డు స్మరణ మాట్లాడుతూ వీధి దీపాలు లేక చీకటిలో కాలనీవాసులు నిత్యం ప్రాణ భయంతో వనికి పోతున్నారని అన్నారు. అధికారుల దృష్టికి సమస్య తీవ్రతను పలుమార్లు తీసుకొచ్చినప్పటికి ఫలితం కనిపించడం లేదని , ఎస్సీ కాలనీ పట్ల వివక్ష చూపుతున్న కార్యదర్శి పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



చిట్యాల, జులై 29 మేజర్ న్యూస్: మండలంలోని గుంటూరు పల్లి గ్రామంలో మంగళవారం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఇంటి నిర్మాణ కలను నెరవేర్చిందని అన్నారు. మండలంలో పేద ప్రజల సంక్షేమ కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు 4 వందల ఇండ్లను కేటాయించినందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారులు ఇళ్లను పూర్తి చేసుకొని కృతజ్ఞతగా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమరయ్య, అల్లకొండ కుమార్, పాశం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ హైస్కూల్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మధ్యాహ్న భోజనం ఆగమాగం... మండిపడిన కలెక్టర్**

**ఇన్చార్జి పై చర్యలకు ఆదేశం... మెనూ ప్రకారం అందించాలి**

**విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పరిశీలన**

**మెరుగైన బోధన చేయాలంటూ టీచర్లకు సూచన**

**విద్యార్థులతో కలిసి భోజనం**

**యూరియా విక్రయ కేంద్రంలో తనిఖీ**



నెక్కొండ, జూలై 29: నెక్కొండ మండలంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండలంలోని అప్పలరావుపేట, వెంకటాపురం లో లెవెల్ కాజ్ వేలను పరిశీలించారు. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన అమలు పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలన్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట్ ఊర చెరువు, వెంకటాపూర్ పెద్ద చెరువు ప్రాంతాల్లో గతంలో ఆర్టీసీ బస్సు వరదలో చిక్కిన ప్రాంతాన్ని తనిఖీ చేశారు. చెరువుల చుట్టుప్రక్కన ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 3424 కు సంప్రదించాలని ప్రజలకు సూచించారు.అనంతరం నెక్కొండ జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆకస్మికంగా తనిఖి చేశారు.మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజనం తయారు చేయడం లేదని జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు కారణమైన ఇన్చార్జి టీచర్ పై చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు.8, 9 ,10వ



తరగతి విద్యార్థుల ఇంగ్లీష్,హిందీ, తెలుగు భాషల పాఠ్యాంశాలను విద్యార్థులచే చదివించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు సరిగా చదవకపోవడంతో ఉపాధ్యాయులతోనూ చదివించారు.నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి టీచర్ కృషి చేయాలన్నారు.లైబ్రరీ ఏర్పాటు చేసి పుస్తకాల ను పిల్లలకి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.ప్రస్తుత ఆర్టిఫిసియల్ ఇంటెలిజన్స్ ద్వారా విద్యాబోధన అందించాలని ప్రధానోపాధ్యాయులు రంగారావు ను ఆదేశించారు. మిడ్ డే మీల్స్ లో ఉపయోగించే ఉప్పు కారం తదితరాలను క్వాలిటీ టెస్టింగ్ కి పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పిల్లలకి పౌష్టిక ఆహారం తో పాటునాణ్యమైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు.టీచర్లు, విద్యార్థుల హాజరును పరిశీలించారు.విద్యార్థుల హెల్త్ గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య వివరాలు నమోదు చేసే హెల్త్ కారడ్స్ లను ఇవ్వాలని డిఎంహెచ్ ఓకు సూచించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలను అలవాటు చేయడంలో వారంలో ఒక రోజు ఒక భాష మాట్లాడే విధంగా ప్రణాళికలు చేసినచో పిల్లలకు లాంగ్వేజ్ పైన పట్టు సాధించగలుగుతారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.నెక్కొండ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేసి రైతులకు అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వాలను కలెక్టర్ పరిశీలించారు. రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎరువుల దుకాణాలు, ఆగ్రోస్ రైతు కేంద్రం, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో యూరియా విక్రయాల సందర్భంగా హమాలీలు అధిక రేట్లు వసూలు చేస్తున్నారని గుర్తించారు. జిల్లా అంతట ఒకే రీతిగా ఉండాలని ,మార్పునకై అధికారులతో చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామి రెడ్డి , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావు, నెక్కొండ తహసిల్దార్ ఎంపీడీవో లు, నెక్కొండ ఎంఈఓ రత్నమాల తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాల్లో అభివృద్ధి



**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**రూ.4కోట్ల 88 లక్షలతో పలు అభివృద్ధి పనులకు**

**శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

గీసుగోండ జులై 29 మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం గీసుగొండ మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మినర్సింహా స్వామి గుడి ఆర్చి గేట్ నుండి గుట్ట వరకు నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు (రూ.కోటి 45 లక్షలు)కొమ్మాల ఆర్చ్ పనులకు, బొడ్డుచింతలపల్లి నుండి నాగయ్యపల్లి వరకు రూ.కోటి 93 లక్షలు,అలాగే బొడ్డుచింతలపల్లి నుండి బాలయ్యపల్లి వరకు రూ.కోటి యాభై లక్షలతో నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు బొడ్డు చింతలపల్లి గ్రామంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు,నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ రియాజుద్దీన్, ఇన్చార్జ్ ఎంపీడీవో పాక శ్రీనివాస్,కార్యదర్శి శంకర్రావు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలి**

**అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వసతి గృహాలను పర్యవేక్షించాలి**

**వనమహోత్సవంలో పాల్గొని మొక్కలను విరివిగా నాటింప చేయాలి**

**అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్**

**(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**



దేవరుప్పుల జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం అదనపు కలెక్టర్ దేవరుప్పుల మండలంలో పర్యటించి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలను తనిఖీ చేసి వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా కేజీబీవీ స్కూల్ ని సందర్శించి వంటశాలను సందర్శించి పరిశుభ్రతను పరిశీలించారు. ఫుడ్ కమిటీ విద్యార్థినిలతో మాట్లాడారు. మెనూ పాటిస్తున్నారా, భోజనం నాణ్యతగా ఉన్నదా, విద్యార్థినిలు అందరూ హాజరవుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లలో సిబ్బంది హాజరును పరిశీలించారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. విద్యార్థినిల గదులను పరిశీలిస్తూ సమస్యలను గ్రహించి అదనపు గదుల నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామన్నారు. భవనాన్ని పరిశీలిస్తూ.. ఇంజనీరింగ్ అధికారులను మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రిజిస్టర్లను పరిశీలిస్తూ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఓపి నమోదుపై దృష్టి పెట్టాలన్నారు. వార్డులను పరిశీలిస్తూ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. స్టోర్ రూమ్ ను పరిశీలించి మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన పరచాలన్నారు. చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అధికారులతో వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు. అదనపు కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి ఉద్యాన శాఖ అధికారి బి. శ్రీధర్ రావు, కెజిబివి ప్రత్యేక అధికారి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి గౌసియా బేగం, ఎంపీడిఓ, సురేష్ కుమార్ పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ మనోజ్ లు, వైద్య సిబ్బంది, కేజీబీవీ ఎస్ఓ సుకన్య ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రవ్యాప్త ధర్నాను జయప్రదం చేయండి

### విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల కోసం ఉపాధ్యాయుల ఆందోళన

### కరపత్రాలు పంపిణీ చేసిన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

గోవిందరావుపేట, జిల్లా 29 (మేజర్ న్యూస్ సూర్య): విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త ఆందోళన జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపునిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు ఒకటో తేదీన జిల్లా కార్యాలయంలో ధర్నా నిర్వహించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ధర్నాను విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం చల్వాయి మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని వెంకటలక్ష్మి, మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు చాప బాబు దొర రెడ్డి వాసుదేవ రెడ్డి హత్కర్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పసరా సీఐని కలిసిన బిఆర్ఎస్ నేతలు



గోవిందరావుపేట, జిల్లా 29 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని పసర పోలీస్ స్టేషన్లో సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పత్తిపల్లి దయాకర్ ను మంగళవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నేతలు మర్యాదపూర్వ కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులుతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. బి ఆర్ ఎస్ పార్టీ నేతలలో మాజీ ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు, వెలిశాల స్వరూప, లౌడియ రామచందర్, మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య, రేగురి రవీందర్ రెడ్డి,పృథ్వీరాజ్ ఉట్ల, చుక్క గట్టయ్య ఉపాధ్యక్షులు మండలం, బూరేటి మధు, పసరా గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి, బి రాజ్యాలు, ఉప సర్పంచ్ హనుమంతరావు, గోవిందరావుపేట మహిళ అధ్యక్షురాలు బత్తుల రాణి, పిఎసిఎస్ డైరెక్టర్ దూడపాక రాజేందర్, ఉట్ల మోహన్, దర్శనాల సంజీవ, ఓదెల మొండయ్య, గుమ్మడి ప్రసాద్, ఈ విజయ సీనియర్ నాయకులు, ఆర్ హనుము, వి రాజు, సోషల్ మీడియా వారియర్స్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన ఏఎంసి చైర్మన్ పంతకాని తిరుమలసమ్మయ్య



కాటారం, జూలై 29, మేజర్ సూర్య న్యూస్:కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ నగర్ కాలనీ లో గ్రామపంచాయతీ కార్మికులు పరిశుద్ధ పనులు చేస్తుండగా ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిరుమలసమ్మయ్య పర్యవేక్షించారు. మహిళా కార్మికులతో మాట్లాడుతూ డ్రైనేజీ కాలువలలో పూడిక తీసినావెంటనే అవసరం ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలి అని, ఎపుగా పెరిగిన మొక్కలను తొలగించే సమయంలో విషసర్పాలు ఉండే అవకాశం ఉంటుంది కావున జాగ్రత్తగా తొలిగించాలి అని సూచన చేశారుఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బండం బాపిరెడ్డి, ఆత్మకూరి కుమార్ యాదవ్, పెద్దపల్లి మహేష్, పెనుగొండ బాపు, గంట దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# అత్యావసరానికి అవస్థలు..!




### తాడ్వాయిలో ఒంటికి, రెంటికి ఇబ్బందులు

### నిరుపయోగంగా మరుగుదొడ్లు,మూత్రశాలలు

తాడ్వాయి జూలై 29మేజర్ న్యూస్ సూర్య: పేరుకే మండల కేంద్రం పెద్ద గ్రామపంచాయతీ అయినా ప్రజలకు కనీస అవసరాలు సమకూర్చలేని పరిస్థితి ఉంది.వివిధ పనుల నిమిత్తం వివిధ ప్రాంతాల నుండి మండల కేంద్రానికి వచ్చే వారికి మౌలిక వసతులు కల్పించడంలో అందని ద్రాక్షగా మిగిలింది. దాహం వేస్తే కనీసం మంచినీళ్లు త్రాగడానికి కూడా బస్టాండ్ లో బోరు ఉన్న మరమ్మత్తులు చేయవలసి ఉంది.వాటర్ ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థలో పనికి రాకుండా పోయింది. దాహం వేస్తే గుక్కెడు నీళ్లు కూడా ఉచితంగా దొరకని పరిస్థితి.చివరకు ఒక్కటొచ్చిన రెండు వచ్చిన అవస్థలు పడాల్సిందే..మౌలిక వసతులు కల్పనలో గ్రామపంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరిగినప్పుడు మాత్రమే మండల కేంద్రంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు త్రాగునీరు అందులో బాటలో ఉంటాయి. జాతర ముగిసిన అనంతరం వాటిని పట్టించుకునే నాథుడు కరువయ్యాడు.మండల కేంద్రంలో ఎక్కువమంది రాకపోవలు సాగిస్తుంటారు.తాహసిల్దారు, పోలీస్ స్టేషన్,ఎంపీడీవో కార్యాలయం పనుల నిమిత్తం మండలంలోని ప్రజలు నిత్యం పనుల కోసం వస్తుంటారు. హన్మకొండ, ఏటునాగారం,మేడారం వెళ్లే ప్రజలు,ముత్ర శాలలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ అధికారులు ప్రజల అవసరాల నిమిత్తం ఎలాంటి వసతులు కల్పించడం లేదు.దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## అనర్హులకు ఎస్సీ దృవీకరన పత్రాలు నిలిపివేయాలి

చిట్యాల, జూలై 29 మేజర్ న్యూస్: అనహర్హులకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం నిలిపివేయాలని మంగళవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ ఇమామ్ బాబా సేక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు పుల్ల మల్లయ్య మాట్లాడుతూ మండలంలోని చల్లగరిగ, ముచినిపర్తి గ్రామాలలోని బాలసంత కాటిపాపల కులస్తులకు బుడిగ జంగాల పేరుతో ఎస్సీ కుల దృవీకరణ పత్రాలు పొందుతున్నారని అన్నారు. ఇతర కులాలకు చెందిన వారు బెడ బుడగ జంగాలకు చెందినామని ఎస్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు గతంలో ఏ పాఠశాలలో చదువుకున్నారో అడ్మిషన్ రిజిస్టర్ను ఎంక్వయిరీ చేసి ఇవ్వగలరని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు లబ్ది పొందడం కోసం, రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం వాళ్ళు పోటీ చేయడం కోసము కుల ధ్రువీకరణ పత్రాలు పొందుతున్నారని, ఇక నుంచి విచారణ చేసిన తర్వాతే జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు దూడపాక సాంబయ్య, దళిత సంఘాల నేతలు జేరిపోతుల ఓదెలు, నాయకులు పుల్ల అశోక్, సోమిడి రఘుపతి, దూడపాక దివాకర్, నోముల శివశంకర్, సిరిపెల్లి నరేష్, కొల్లూరి అశోక్, దూడపక రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి జిల్లా కేంద్రంలో

## జరుగు ధర్నాను విజయవంతం చేయాలి

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సుతారి పాపారావు



తాడ్వాయి జూలై 29మేజర్ న్యూస్ సూర్య : ఉపాధ్యాయ అపరిస్కృత సమస్యల పరిష్కారానికి దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా ఆగస్టు ఒకటిన జిల్లా కేంద్రాల్లో జరుగు ధర్నాను విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుతారి పాపారావు కోరారు. మంగళవారం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల తాడ్వాయి,జెడ్ పి హెచ్ ఎస్ కాటాపూర్ పాఠశాలలో కరపత్రాలను ఆవిష్కించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలపైన గత రెండు సంవత్సరాల నుండి అమలు కానీ పిఆర్సి,పెండింగులో ఉన్న డి ఏ లను ప్రకటించాలని వివిధ కేడర్ల బదిలీలకు షెడ్యూలు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పిఎస్ హెచ్ఎం లో ప్రమోషన్స్ కల్పించాలని అర్హత గల ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ ను వెంటనే ప్రకటించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు.కేజీబీవీ యుఆర్ఎస్ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస బేసిక్ పే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ పునర్దించాలని నూతన జిల్లాలకు డీఈవో పోస్టులు ప్రతి రెవిన్యూ డివిజన్ కు ఉపవిద్యా అధికారులను నియమించాలని కోరారు.ధర్నాను విజయవంతం చేయలని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు రేగ నరేంద్ర కుమార్,డిటిఎఫ్ నాయకుడు గుమ్మడి ప్రభాకర్, ఉపాధ్యాయులు నారాయణ, గోపాల్,లక్ష్మి,రేవతి, సరోజన,సునీత,పద్మ,ఉషారాణి , లక్ష్మి , బి సుధాకర్,అక్బర్ బాషా కోడూరు సమ్మయ్య,రాజేష్, జయపాల్,మోహన్,విజయ, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయండి..



**కేసముద్రం,జూలై 29:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ లో వృద్ధులు, వితంతువులు, వికలాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశం వీహెచ్పీఎస్ మండల నాయకులు జూకంటి రవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజ్ (రాజేష్) పాల్గొని మాట్లాడుతూ.. ఆగస్టు 13వ తారీకున వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో హైదరా బాదులోని ఎల్బీ స్టేడియం లో జరిగే వృద్ధులు, వితంతువులు,విక లాంగుల భారీ బహిరంగ సభకు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు తరలి రావాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 2 వేల పెన్షన్ ను 4 వేలు,4 వేల పెన్షన్ ను రూ. 6 వేలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్నప్పటికి హామీని నెరవేర్చకపోవడం విచారకరమన్నారు. వీహెచ్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక..వీహెచ్పీఎస్ కేసముద్రం విలేజ్ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. గ్రామ అధ్యక్షులుగా దోతి వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా ఎండి జాఫర్,ప్రధాన కార్య దర్శిగా ఎండి. ఆశిత్ ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో లెంకల అరుణ, గుండు రాములు,వేముల నాగమ్మ,బోళ్ళ సూరమ్మ, పసుల సుగుణమ్మ, ఏర్పుల కటయ్య,పాశం సూచమ్మ,పోలేపల్లి నాగమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఎంపీడీవోకు నడికుడ మాజీ సర్పంచ్ వినతి

**నడికుడ జులై 29 మేజర్ న్యూస్ సూర్య**
పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరుతూ నడికుడా మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు నడి కూడా ఎంపీడీవో విమలకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం నుంచి జాతీయ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ ఫండ్ నిధులు కిందట 1200 కోట్లు కేంద్రం విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం వీటిని గ్రామపంచాయతీలకు విడుదల చేయాలని కోరారు. కనీసం పంచాయతీరాజ్ మినిస్టర్ సీతక్క అధికారులు నిధులు విడుదల చేయకుండా ఇబ్బంది పెట్టడం సరైనది కాదు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనుల నుండి గ్రామాల అభివృద్ధిలో భాగంగా గ్రామ పంచాయతీ భవనాలు సిసి రోడ్లు అభివృద్ధిలో భాగంగా గత మాజీ సర్పంచులు ప్రభుత్వాలనునమ్ముకుని అప్పులు తెచ్చి పనులు చేయడం జరిగింది తెలిపారు.

## అనగారిన వర్గాల హక్కులు సామాజిక సమానత్వం కోసం

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయం

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమి పూజ
### దళిత సేవా సంఘం అధ్యక్షులు కొంగరి మురళి



**దేవరుప్పుల జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య):**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలను సాకారం చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొంగరి మురళి అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలోని గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవరణలో నూతనంగా నిర్మించబోయే అంబేద్కర్ భవన నిర్మాణానికి దళిత సేవా సంఘం అధ్యక్షులు కొంగరి మురళి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలోని బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, రాజ్యాంగ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, ఆయన కలలను నెరవేర్చుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అణగారిన వర్గాల హక్కులు సామాజిక సమానత్వం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. రాజ్యాంగం సమాజంలోని అసమానతలను నిర్మూలించి, సామాజికంగా వెనుకబడిన వర్గాలు గర్వంగా జీవించడానికి సహాయపడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మేడ రామయ్య మేడ ఏసోబు కొండ మల్లారెడ్డి నల్ల యాదగిరి మేడ నాగభూషణం తాళ్లపల్లి వేణు తాళ్లపల్లి ఐలయ్య రాపాక ఐలయ్య రాపాక నరసయ్య కొంగరి రాములు మేడ రాములు రాపాక రోషాలు రాపాక యాదగిరి మేడ రాజు తాళ్లపల్లి బిక్షపతి మేడ యాదగిరి దాకూరి మధుసూదన్ రాపాక సురేందర్ కొంగరి రాజయ్య రొడ్డ ఆంజనేయులు తూడి రాజు నల్ల పవన్ రాపాక సంతోష్ లక్ష్మణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సి.నారాయణ రెడ్డి జయంతి వేడుకలు...



**కేసముద్రం, జూలై 29:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళ వారం తెలుగు కవి సి.నారాయణ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సినారే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యంలో అనేక కవితలు, పాటలు, వ్యాసాలు రచించి తెలుగు భాషా సాహిత్య అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. సినారె రచించిన విశ్వంబర కావ్యానికి 1988లో జ్ఞానపీఠ పురస్కారం పొందాడన్నారు. 1970లో పద్మశ్రీ, 1992లో పద్మ భూషణ్ అవార్డులు సైతం అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ..

**కేసముద్రం,జూలై 29:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మంగళవారం సాదుల ముతయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు,ఇతర సామగ్రి అందజేశారు. కేసముద్రం మాజీ ఎంపీపీ కంకల పద్మ తన భర్త దివంగత విశ్రాంత ప్రధానోపా ద్యాయులు కంకల మల్లయ్య జ్ఞాపకార్థం విద్యార్థిని ,విద్యార్థులకు బూట్లు, రాష్ట్ర ఉత్తమ ఉపాద్యాయురాలు టి. సునీత టై, బెల్టు,బ్యాడ్జి లను సంయుక్తంగా వితరణ మంగళవారం కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి, ప్రముఖ సీనియర్ న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్,సాధుల ముతయ్య చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి సాదుల మనోజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తి వీరస్వామి చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవు తుందన్నారు. ప్రముఖ న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని, చదువు చాలా గొప్పదని, చదువు పట్ల నిర్లక్ష్యం తగదని విద్యార్థులకు వివరించారు. సాధుల ముతయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఆధ్వర్యంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యకమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు వి. లక్ష్మి, సీఆర్పీ సుల్తానా , ఉపాధ్యాయుడు డాక్టర్ రాజు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీరోల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

- నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి.
- సమర్ధవంతమైన సేవలు అందించాలి.
- పెండింగ్ కేసులు నేర నివారణ పై ద్రుష్టి సారించాలి.
- సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.
- పెండింగ్ కేసులు, రికార్డుల పరిశీలన, సిబ్బందికి సూచనలు.
- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.




**కురవి జూలై 29, మేజర్ న్యూస్ (సూర్య):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ మంగళ వారం సిరోల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రికార్డుల నిర్వహణ, నామినల్ రోల్ , ప్రాపర్టీ రూమ్ లను ఆయన సమీక్షించారు. స్టేషన్ పరిసరాలను తిరిగి పరిశీలించారు, శుభ్రత , భద్రతాపరమైన ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతరం అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, కోర్టు కేసులు, లాంగ్ పెండింగ్ కేసులను పరిశీలిస్తూ, విచారణను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. విచారణలో సందేహాలుంటే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని ఎస్సై సంతోష్ కుమార్ కు సూచించారు. పోలీస్ సిబ్బందికి ఉన్న సమస్యలను తెలుసుకొని స్పందించారు.స్టేషన్లో సీజుడ్ వెహికల్స్ ని,క్రైమ్ వెహికల్స్ ని ఆయన పరిశీలించారు.అనంతరం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ ప్రతి సిబ్బంది అన్నిరకాల విధులను తెలుసుకొని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం ద్వారా మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేలా ఉండాలని సూచించారు.వివిధ విభాగాల్లో మెరుగైన పనితీరు చూపి జిల్లా పేరు మెరుగుపడేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, నిత్యం అందుబాటులో ఉండి శాంతి భద్రతలు కాపాడేలా విధులు నిర్వహించాలని సూచించారు.

**– నేర నివారణపై దృష్టిసారించాలి.**

హిస్టరీ షీట్ సస్పెక్టు లు, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నైట్ బీట్, పెట్రోలింగ్ విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.– సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాలపై కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. నేరాల నివారణకు, విచారణకు కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, ఏర్పాటు కోసం ప్రజలను ప్రోత్సహించాలని చెప్పారు.రాబోయే ఎన్నికల దృష్ట్యా గ్రామాలపై అవగాహన కలిగి ఉండాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో సీరోల్ స్టేషన్ ఎస్సై జి. సంతోష్ కుమార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాజ్ కుమార్, డి సి ఆర్ బి.సిఐ సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్ వీరయ్య, కానిస్టేబుళ్లు రేణుక, సంజీవరావు తపాల్గొన్నారు.

# మార్కెట్ కూలీ కార్మికులకు ఏకరూప దుస్తులు అందజేసిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి..

## ధన్యవాదాలు తెలిపిన ఐఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్...



**కేసముద్రం జూలై 29:** కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో పనిచేసే 154 మంది కూలీ,228 హమాలీ కార్మికులకు ఒక్కొక్క కార్మికుడికి రూ.2 వేల విలువైన ఏకరూప దుస్తులను కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ మాట్లాడుతూ.. మొత్తం హమాలీ, కూలీ కార్మికులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్న ఏకరూప దుస్తుల నుండి మంగళవారం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాలకమండలి సభ్యుల తో కలిసి కొంతమంది కార్మికులకు లాంచనంగా అందజేయడం హర్షనీయమన్నారు.ఈ సందర్భంగా శ్రీధర్ డి యం ఓ వెంకటేశ్వర్లు , ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమర లింగేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ ఓలం రమేష్ , ఆర్టిఏ సభ్యులు రావుల మురళి, గ్రేడ్ 3 సెక్రటరీ రాజేంద్రప్రసాద్, మార్కెట్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు నాయకులు మిట్ట గడుపుల వెంకన్న,బండి రాజు, ప్రవీణ్, తార, సాంబలక్ష్మి, జాటోత్ మంజుల,రజిత పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు మానుకోట పర్యటను విజయవంతం చేయండి..



**కేసముద్రం,జూలై 29:** బిజెపి తెలంగాణా రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా ఎన్.రామచందర్ రావు ఎన్నికైన తరువాత మొదటిసారి మానుకోట జిల్లా కు విచ్చేయుచున్న సందర్భముగా కేసముద్రం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అద్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించా రు. ఈ సందర్బంగా కేసముద్రం మండల ప్రభారి మాజీ జెడ్పిటిసి నాయిని ధర్మారెడ్డి మాట్లాడుతూ.. బుధవారం మానుకోట విఆర్ఎన్ గార్డెన్ లో నిర్విహించే మానుకోట జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమవేశానికి కేసముద్రం మండలం నుండి బిజెపి కార్య కర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలిపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరచారి, బోనగిరి ఉపేందర్ ,మండల నాయకులు గాంతి వెంకటరెడ్డి,సింగంశెట్టి మధుకర్,బోడ వెంకన్నలు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**పాలకుర్తి జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య)**



పాలకుర్తి పట్టణంలో పవిత్ర శ్రావణమాసం పురస్కరించుకొని నాగుల పంచమి సందర్భంగా మండల కేంద్రంలోని పురాతన శ్రీ పాటి మీది ఆంజనేయస్వామి దేవాలయం నందు నాగేంద్ర స్వామికి నాగుల పంచమి సందర్భంగా మహిళా భక్తులు అశేషంగా వచ్చి పుట్టకు నాగదేవతకు పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. అదేవిదంగా జంట నాగులకు పంచామృత అభిషేకాలు ఆలయ అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలుచేశారు.ఈ సందర్భంగా గంగు రఘు శర్మ మాట్లాడుతూ పుట్టలో పాములకు పాలు పోయడం వల్ల నాగదేవతలను దర్శించుకోవడం వల్ల సర్ప దోషాలు అన్ని తోలిపోతాయని చాలామంది నమ్ముతారు.మరోవైపు పంటలను నాశనం చేసే వాటిని సంహరించి అన్నదాతలకు ఎంతగానో సహాయపడే నాగజాతి అంతరించి పోకుండా రక్షించుకోవచ్చని, తమ కోరికలన్నీ నెరవేరుతాయని చాలామంది భక్తుల విశ్వాసమని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సినారె జయంతి వేడుకలు.

**హసన్పర్తి, జులై 29, మేజర్ న్యూస్ (సూర్య).**

గ్రేటర్ వరంగల్ 5 వ డివిజన్ హనుమాన్ నగర్ కాలనీలో మంగళవారం రచయిత, జ్ఞాన పీట అవార్డు గ్రహీత, కళ ప్రపూర్ణ డాక్టర్ సీ. నారాయణ రెడ్డి 94వ జయంతి సందర్భంగా నారాయణరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మట్లాడుతూ..తెలంగాణ సాహితి వినిలాకాశంలో ధ్రువతార తన విశ్వంభర రచనతో తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాపితం చేసి తెలుగు భాషకే వన్నెతెచ్చిన సాహితి దిగ్గజం డాక్టర్ సి. నారాయణ రెడ్డి అని తెలంగాణ సాహిత్య ప్రపంచానికి చెరగని చిరునామా డాక్టర్ నారాయణ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధుల రఘుపతి, సిరిమల్లె ప్రవీణ్, కుమార్ రెడ్డి,మొట్ల శ్రీనివాస్,రాజ్ కుమార్,వెంకటేష్, రవికిరణ్, మహేందర్,రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా నాగుల పంచమి వేడుకలు

**శాయంపేట, జులై 29,మేజర్ న్యూస్ సూర్య :**



మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో ఉన్న నాగేంద్ర స్వామి గుడిలో మంగళవారం నాగుల పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించినారు. శ్రావణమాసం పురస్కరించుకొని దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు నాగదేవతల విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించినారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి రాజమణి దంపతులు పుట్టలో పాలు పోసి వెండి నాగమయ ప్రతిమను వస్త్రాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి భక్తిశ్రద్ధలతో నాగదేవతలను పూజించి తమ కోరికలు నెరవేర్చాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాసని రమేష్ ధనలక్ష్మి దంపతులు, మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ గుడిలో నాగుల పంచమి వేడుకలు

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి, జులై 29):-**



జనగామ పట్టణంలో బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ నాగమ్మ రూపంలో విశేషంగా భక్తులకు దర్శనమిచ్చింది. గుడిలో శ్రావణమాసం మొదటి మంగళవారం నాగుల పంచమి సందర్భంగా మహిళా భక్తులు అశేషంగా వచ్చి పుట్టకు నాగదేవతకు పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. పుట్టలో పాములకు పాలు పోయడం వల్ల, నాగదేవతలను దర్శించుకోవడం వల్ల,సర్ప దోషాలు అన్ని తొలిపోతాయని చాలామంది నమ్ముతారు. మరోవైపు పంటలను నాశనం చేసే వాటిని సంహరించి అన్నదాతలకు ఎంతగానో సహాయపడే నాగజాతి అంతరించి పోకుండా రక్షించుకోవచ్చని, తమ కోరికలన్నీ నెరవేరుతాయని చాలామంది భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ అర్చకులు మారుపాక శ్యాంప్రసాద్ మరియు పరిసర కాలనీ భక్తులు పాల్గొన్నారు.



## మహిళా ఆత్మహత్య

**తరిగొప్పుల జులై 29 మేజర్ న్యూస్ సూర్య**

తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నగరం గ్రామానికి చెందిన తీగుళ్ల రేణుక వయసు 40 సంవత్సరాలు వ్యవసాయ కూలీ గత కొన్ని సంవత్సరాలుగా మెదడులోని నరాలు దెబ్బతినడంతో మతిస్థిమితం సరిగా లేక సోమవారం రాత్రి సుమారు 11 గంటల 30 నిమిషాలకు అందరూ నిద్రిస్తున్న సమయంలో ఇంటి బయటకు వచ్చి ఇంటిపై డీజిల్ పోసుకునే మరణించిందని కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీదేవి తెలిపారు.

# భారత్ వికాస్ పరిషత్ అవగాహన సదస్సు



**హసన్పర్తి, జులై 29, మేజర్ న్యూస్ (సూర్య).**

ఎటువంటి లాభాపేక్షణ లేకుండా, సమాజోద్ధరణకు ఆవిర్భవించినది భారత వికాస్ పరిషత్ అని డాక్టర్ డి సుధీర్ కుమార్ గారు అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నయీమ్ నగర్ లోని పయనీర్ పబ్లిక్ స్కూల్లో అవగాహన సదస్సు జరిగింది, ఈ సదస్సుకు అధ్యక్షతన వహించిన భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్ల శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ..ఏ రాజకీయ పార్టీలతోనూ సంబంధం లేని స్వచ్ఛంద సంస్థగా పేర్కొన్నారు. సమాజంలో విలువలు పెంపొందిస్తూ.. దేశ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించడమే భారత్ వికాస్ పరిషత్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సదస్సులో భాగంగా ఇటీవల భారత్ వికాస పరిషత్ రాష్ట్ర శాఖచే తూర్పు తెలంగాణ కోఆర్డినేటర్ గా నియమించబడిన భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ మాజీ అధ్యక్షుడు కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ గుర్రపు దామోదర్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించే పోటీల గురించి భారత్ వికాస్ పరిషత్ బాధ్యులు కే సత్యనారాయణ, బి.వెంకట రెడ్డి, గోవిందరాజు, రామారావు, దామోదర్, కమల మనోహర్ గారు వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ హడుప్స జిల్లా అధ్యక్షుడు తక్కలపల్లి బుచ్చి బాబు, వరంగల్ నగరంలోని ప్రైవేట్ పాఠశాల కరస్పాండెట్లు రామచంద్ర మూర్తి, కృష్ణా రాజు, వెంకటరమణ, సంపత్ రెడ్డి, డి. శంకర్, నవీన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, రమణారెడ్డి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ విద్యా విధానం 2020 అమలుపై ప్రత్యేక దృష్టి



**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు.**

**హసన్పర్తి, జులై 29, మేజర్ న్యూస్ (సూర్య).**

భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం-2020 విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు బాటలు వేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. పి ఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హసన్ పర్తి లో మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు ఎన్నంశెట్టి సుమాదేవి అధ్యక్షతన జరిగిన జాతీయ విద్యా విధానం- 2020 ఐదవ వార్షికోత్సవ సమావేశంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నైపుణ్యపరంగా మెరుగులు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యను మలచడమే ఈ విద్యా విధానం ముఖ్య లక్షణం అని తాను దత్తత తీసుకున్న ఈ పాఠశాల పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల హసన్ పర్తి జిల్లాలోనే అత్యుత్తమ పి యం శ్రీ పాఠశాలకు ఎంపిక కావడం తనకు చాలా గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ,అటల్ టింకరింగ్ ల్యాబ్ లను పరిశీలించారు. పాఠశాలల్లోని కంప్యూటర్ ల్యాబ్ కి ఫాల్ సీలింగ్, ఏసీల ఏర్పాటు పాఠశాల డయాస్ పైకప్పు ఏర్పాటు అతి త్వరలో చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఇన్ని సౌకర్యాలు ఉన్న ఈ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎ. శ్రీనివాసరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ఎస్.రజిత, ఇన్స్పెక్టర్ వి.చేరాలు, 66 వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్త కిరణ్, హసన్ పర్తి మండల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు తంగళ్ళపల్లి తిరుపతి, మాజీ జడ్పిటిసి వింజమూరి వెంకటేశ్వర్లు, వీసం సురేందర్ రెడ్డి, జన్ను రవీందర్, పుల్ల రవీందర్, పెద్దమ్మ నరసింహ రాములు, గొర్రె కిరణ్, తాళ్ళ మధు, పోతరాజ్ ప్రభాకర్, మేకల ఆనంద్, వల్లాల గంగన్న, మేకల రవీందర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి




**ఆత్మకూరు జులై 29, మేజర్ న్యూస్ (సూర్య):** ఈ రోజు ఆత్మకూరు దామెర ఉమ్మడి మండలాల ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల జి ఎస్ ఆర్ గార్డెన్స్ ఆత్మకూరు లో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఆత్మకూరు దామెర మండలాల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి మరియు వేల్పుల రాజ్ కుమార్ ల అధ్యక్షతన వహించగా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి . స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ డా. పగడాల కాళీ ప్రసాద్ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయ చందర్ రెడ్డి , డా. సిరంగి సంతోష్ కుమార్ , రాష్ట్ర నాయకులు మంద ఐలయ్య , కన్నెబోయిన రాజయ్య యాదవ్ , వంగాల సమ్మిరెడ్డి లు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అరు గ్యారంటీలు 66 హామీలు 420 మోసాలను మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో గ్రామ పంచాయతీలు అభివృద్ధి అని మరియు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చెప్పాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసారు. గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇల్లు చెప్పుకుంటున్నారు కానీ ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారు ఈ విషయాన్ని కార్యకర్తలు ప్రజలకు వివరించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల స్థానిక సంస్థల ప్రభారి గుజ్జ సత్యనారాయణ రావు దామెర మండల స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ కాసం గురుప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పీ జయంత్ లాల్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, పొడాల మధుకర్ ఆత్మకూరు మండలం స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ బయ్యారాజు దామెర ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి ఆచార్య, రవ్వ శివప్రసాద్, గండు ముకేశ్, సూర చందర్, దామెర ఆత్మకూరు మండ లాల కు చెందిన జిల్లా నాయకులు వివిధ మోర్చాల మండల అధ్యక్షులు మరియు మండల నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత డైరీల పంపిణీ కార్యక్రమం

## ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య



**పాలకుర్తి జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య)** లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు లయన్ చారగొండ్ల ప్రసాద్ సౌజన్యంతో, సుమారుగా 300 మంది విద్యార్థులకు ఉచిత డైరీలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థులలో విద్యా పట్ల ఉత్తేజాన్ని కలిగించడమే కాకుండా, వారిలో లక్ష్యసాధన దిశగా ఒక నూతన ఆరంభంగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విజయం అనేది కేవలం చదువు నేర్చుకోవడం వల్ల కాదుబీ ఆత్మవిశ్వాసం, సరైన దృక్పథం, జీవితాన్ని మారుస్తూ ముందుకు నడిపించే నైపుణ్యాలు మరియు బలమైన విజ్ఞానం వలన సాధ్యమవుతుంది అని అన్నారు. అలాగే ఉపాధ్యాయులను ఉద్దేశించి, ఉపాధ్యాయులు విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసే మార్గదర్శకులు. ప్రతి పిల్లవాడిలో ఉన్న సృజనాత్మకతను గుర్తించి, ప్రోత్సహించడంలో ఉపాధ్యాయుడి పాత్ర అపూర్వమైనది అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ మాట్లాడుతూ నేను ఈ స్కూల్లో పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థిని. ఈ రోజు ఇదే పాఠశాల ప్రాంగణంలో ఈ స్థాయిలో సేవచేసే అవకాశం కలగడం నాకు ఎంతో గర్వకారణం. భవిష్యత్తులో ఈ స్కూల్ అభివృద్ధికి లయన్స్ క్లబ్ తరఫున మరిన్ని కార్యక్రమాలు చేపడతాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఆశయాలు నింపింది. భవిష్యత్తు పై అవగాహన పెరిగేలా, జీవితాన్ని లక్ష్యబద్ధంగా తీర్చిదిద్దుకునేలా ఒక మైలురాయిగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, రీజన్ చైర్మన్ చంద్రగిరి శ్రీనివాస్, జోన్ చైర్మన్ శీలచంద్రశేఖర్, క్లబ్ సెక్రటరీ దేవసాని కృపాకర్, కోశాధికారి పబ్బా సంతోష్, పల్లెపాటి జైపాల్ రావు, ఎర్రబెల్లి రాఘవరావు, డాక్టర్ మంద బుచ్చిరెడ్డి , బజ్జూరి వేణుగోపాల్, రాపాక రమేష్, నంగునూరి రవీందర్, అల్లాడి వెంకన్న, అబ్బాస్ అలీ, పన్నీరు సారంగపాణి, జోడు యాకన్న, చిదురాల మహేందర్, రాపాక రఘు, తమ్మి రాంబాబు, రాపాక ఉదయ్, లోనే శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ఉచిత వంట గ్యాస్ అందజేయాలి...



**కేసముద్రం, జూలై 29:**

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంట చేస్తున్న కార్మికులకు వెంటనే ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు అందజేయాలని ఏఐసీటీ యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలం లోని ఉప్పరపల్లి, కేసముద్రం విలేజ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంటలు వండే కార్మికుల వద్దకు ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఏఐసిటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహనచారి లు వెళ్లి సర్వే చేసి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము వంట నిర్వాహకులకు ఉచిత వంట గ్యాస్ ఇవ్వాలని, కట్టెలతో వంట లు వండడం మూలంగా కార్మికుల కళ్ళు దెబ్బతింటున్నాయని అన్నారు. ప్రతి నెల నెల వంట బిల్లులు ఇవ్వాలని, ప్రభుత్వము బిల్లులను నెలనెల ఇవ్వకపోవడం మూలంగా అప్పుల పాలు అవుతున్నారని, వడ్డీలు తెచ్చి వంటలు వండే పరిస్థితి వస్తున్నదని, ప్రభుత్వము నెల నెల బిల్లులు చెల్లించాలని వారు అన్నారు. వీరి సమస్యల సాధన కోసం పోరాటాలు చేపడతామని వారు తెలిపారు. ఇందులో పాల్గొన్నవారిలో బొల్లి రాజమ్మ, ఎలబోయిన సుభద్ర ,సుకుణమ్మ,కీర్తి సరిత,ఎండి అలీమా, వెన్ను సారమ్మ,జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# సంబురపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు...

**బేస్మెంట్ బెడ్ నిర్మాణం పూర్తయిన వారి ఖాతాలో రూ. లక్ష జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం..**

**అకౌంట్ స్టేట్మెంట్ ను లబ్ధిదారులకు అందజేసిన సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి..**

**కేసముద్రం,జూలై 29:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మండలంలోని సప్పిడి గుట్ట గ్రామపంచాయతీ లో ఆరుగురు లబ్ధిదారు లను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా నలుగురు లబ్ధిదారులు బానోతు నీల, సపావట్. కౌసల్య, బానోతు రజిత, తేజావత్ కాంతమ్మ లు బేస్మెంటు బెడ్ నిర్మాణం పూర్తి చేయగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వారి ఖాతాలలో ఒక్కొక్కరికి లక్ష రూపాయలు నిజమా అయినట్లు కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి తెలిపారు. జమ అయిన లక్ష రూపాయలకు సంబంధించిన వారి ఎకౌంట్ స్టేట్ మెంటును లబ్ధిదారులకు ఇస్తూ కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి వి .వినయ్ కుమార్ లబ్ధిదారులకు విషయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఇందిరమ్మ కమిటీ సభ్యులు బానోత్ బద్రు నాయక్,బానోత్ వాలు, రవీందర్, లచ్చిరాం,లాలు, సుమన్ పాల్గొన్నారు.



## కరుణాకర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం ఆమె దశదినకర్మకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి కరుణాకర్ రెడ్డిని,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్,మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ రామ చంద్రయ్య శర్మ, కారుపోతుల వేణు, కొల నారాయణ, కమ్మగాని వెంకటేశ్వర్లు, ఎండీ రాజ్ మహమ్మద్, దొంతమల్ల గణేష్, మహేందర్ నాయక్, వెంకట్ నాయక్, సురేష్ నాయక్ మండల,గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్,సోషల్ మీడియా నాయకులు తదితరులు ఉన్నారు.

## దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే

**-కేంద్ర విద్యాలయ ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్**



**మహబూబాబాద్ టౌన్ జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య)**

మహబూబాబాద్ జిల్లాలోని కేంద్రీయ విద్యాలయలయం లో మంగళవారం మాక్ పార్లమెంట్ కార్యక్రమంని ఘనంగా నిర్వహించారు, విద్యార్థులు పార్లమెంటు సభ్యుల పాత్రలను పోషించి, వివిధ అంశాలపై చర్చలు జరిపి విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. వారి వాదనలతో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ప్రిన్సిపాల్ అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక కార్యకలాపాల్లో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని అన్నారు. అలాగే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు యాసిన్‌ను విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనకు అభినందించారు. విద్యార్థులైన తౌసీఫ్, అభినవ్, తేజస్, సంజుత, సాత్విక, నమన్, రిచీస్, మరియు జాహ్నవి వంటి విద్యార్థులు విద్య, క్రీడలు, వ్యవసాయం, జాతీయ రక్షణ, ఆరోగ్యం మరియు మహిళా సాధికారత వంటి ముఖ్యమైన చర్చించారు. ప్రధానమంత్రి భవ్య శ్రీ, ఆర్థిక మంత్రి సాత్విక్, మహిళా సాధికారత మంత్రి వర్షిత, వ్యవసాయ మంత్రి విరించి మౌర్య, హెూం మంత్రి ప్రణీత, విద్యా మంత్రి అన్వేష్ వంటి మంత్రులుగా నటించి విద్యార్థులు వివిధ అంశాలపై సమర్థవంతంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# బయ్యారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సీజనల్ వ్యాధుల ప్రత్యేక అధికారి

**-డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి.**

**-సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి.**

**-క్షేత్రస్థాయిలో గ్రామాల్లో వైద్య క్యాంపులు నిర్వహించాలి.**

**-నిత్యం వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.**

**-సరిపడా మందుల నిల్వలు ఉండేలా చూసుకోవాలి**



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జూలై 29.**

తెలంగాణా ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారిగా ఉమ్మడి వరంగల్ జిల్లాలకు నియమాకం అయిన తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి ఉమ్మడి వరంగల్ జిల్లాలకు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీ లు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగా.. మంగళ వారం ప్రత్యేక అధికారి బయ్యారం పి.హెచ్.సి కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి పి.హెచ్.సి లో అందు తున్న వైద్యాన్ని, వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జఫ్ఫాబాద్ గ్రామాన్ని సందర్శించి అక్కడ డెంగ్యూ వచ్చిన వారి గృహాలను సందర్శించి వారికి ఏ విధమైన చికిత్స అందించినారు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల సరఫరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయిన పేషెంట్లను విచారించి చికిత్స ఏ విధంగా అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. తదుపరి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ ను సందర్శించి ఫీవర్ వార్డును, ఫార్మసి స్టోర్ ల్యాబ్ సంపూర్ణ సురక్ష కేంద్రం అయినా ఐ సి టి సి సెంటర్ ను సందర్శించి అక్కడ నెలవారీగా ఎన్ని పాజిటివ్ కేసులు రావడం జరుగుతుందో తెలుసుకొని వారు మ్యానువల్ గా గాని కంప్యూటర్ లో గాని రికార్డ్ చేస్తున్నారో లేదో అని పరిశీలించారు. హాస్పిటల్ కు అధికంగా పేషెంట్ లు వస్తున్నందున సిబ్బందిహాస్పిటల్ పరిసర ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా అవగాహన కలిగి ఉండటం కూడా ప్రాధాన్యం అన్నారు. బయ్యారం పి.హెచ్.సి కేంద్రంలో వైద్య సేవలు అందుతున్న తీరు బాగుందని...ఆస్పత్రి అంతా శానిటేషన్ నిర్వహణ చక్కగా ఉందన్నారు. నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని..బహిరంగ ప్రదేశా ల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నెట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని,క్రమం తప్పకుండా శానిటై జేషన్ చేయాలని అధికారులకు సూచించారు వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయంగా ఉండాల న్నారు. ప్రతీ గ్రామం లో సజావుగా శానిటేషన్ జరగాలని ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన అవగాహన కల్పించి వైరస్ బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని... మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని.. పాటశాలలు, సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు ఫీవర్ సర్వే చేసి అవసరమైన వారికి టెస్టులు చేయాలని అన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయా లన్నారు ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు సీజనల్ వ్యాధులను అరికట్టడం లో భాగంగా ప్రతీ గ్రామం లో ప్రజలకు పరిసరాలు అలాగే వ్యక్తి గత శుభ్రత ప్రాధాన్యత పైన అవగాహన కల్పించాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ర్యాపిడ్ టెస్టులు నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో నీరు నిల్వ పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో వృధా నీరు అరికట్టాలని, నీరు నిల్వ ప్రాంతాలలో బ్లీచింగ్ చేపించాలని అన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా ను సంపూర్ణ ఆరోగ్య జిల్లాగా నిలిచే విధంగా అధికారులు పనిచేయాలన్నారు.అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయి నుండి వివిధ శాఖల అధికారులు పని చేస్తున్నారన్నారు తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించామన్నారు.స్పెషల్ ఆఫీసర్స్ ని నియమించి పర్యవేక్షణ చేపిస్తున్నామన్నారు మున్సిపల్, పంచాయతీ,వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు గ్రామాలలో రెగ్యులర్‌గా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు దోమల వ్యాప్తిని నివారించేందుకు,మురికి గుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేస్తూ గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటి కప్పుడు శుభ్రం చేస్తున్నారన్నారు.వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాదులపై ప్రత్యేక కార్యచరణతో అధికారులు పనిచేస్తున్నారని అదేవిధంగా వర్షాకాలం అనంతరం వచ్చే వ్యాదులపై కూడా అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలని అన్నారు.

ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, జిల్లా వైద్యాధికారి డా.రమేష్ రాథోడ్, డి.పి.ఓ హరిప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు తదితరులు పాల్గొన్నారు.



# మోసకారి కాంగ్రెస్ సర్కారుపై ప్రజా తిరుగుబాటు మొదలు

**-గ్యారెంటీల గారడీపై జనగర్జనషురూ.**
**-బిసిలు బాగుపడడం కాంగ్రెస్ కి ఇష్టం లేదు...!**
**-కాంగ్రెస్ ప్రభుత్వం పై భగ్గుమన్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**



**కురవి,జులై 29 మేజర్ న్యూస్ (సూర్య):**

మోసకారి కాంగ్రెస్ సర్కారుపై ప్రజా తిరుగుబాటు మొదలైందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల గారడీపై జనగర్జన షురూ అయిందని తెలంగాణ రాష్ట్ర బిసిలు బాగుపడడం కాంగ్రెస్ కి ఇష్టం లేదని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపించారు. మంగళవారం మండలం కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు...కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొత్త డ్రామాకు తెరలేపి, హామీలు ఎలాగైతే ఎగ్గొట్టారో ఇపుడు బీసీ రిజర్వేషన్లను కాలయాపన చేసి ఎగ్గొట్టాలని చూస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపునకు ఒకసారి జీవో అని, మరోసారి బిల్లు అని,ఆర్డినెన్స్ అని కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని అన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినట్టు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్ళాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్టం లోని బిసిలు బాగుపడడం కాంగ్రెస్ కి ఇష్టం లేదు కావొచ్చని అన్నారు.బిసి రిజర్వేషన్లపై ఇక కాలయాపనతో కాలం సాగదని అటెన్షన్ డైవర్షన్ ఏమాత్రం చెల్లదని విమర్శించారు.డోర్నకల్ బిడ్డగా, గిరిజన శాఖ మంత్రి గా ఉండి వెయ్యికిపైగా సంక్షేమ గురుకులాల ఏర్పాటుతో ఎవరెస్టు శిఖరం అధిరోహించిన తెలంగాణ విద్యావ్యవస్థ గురుకుల పాఠశాల పిల్లలు చదువులో,క్రీడల్లో గొప్ప ప్రతిభను కలిగి ఉన్నారని తెలిపారు.కానీ వారికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నుండి కావలసినంత సహకారం అందడం లేదని అన్నారు.గురుకుల పాఠశాలలో భోజనం కలుషితం అయి విద్యార్థులు హాస్పిటల్ లో కుప్పలు కుప్పలుగా బెడ్ మీద చికిత్స పొందుతూన్న పట్టించుకోని ఈ ప్రభుత్వం కు విద్య వ్యవస్థ పై ఉన్న చిత్తశుద్ధి ఏంటో తెలుస్తుందని పేర్కొన్నారు.పట్నం, పల్లెలు దాటి అడవుల మీదా, ఆదివాసీల మీదా పడ్డ కాంగ్రెస్ సర్కార్ ప్రశ్నిస్తే, ఎదిరిస్తే, నిలదీస్తే నిర్దాక్షిణ్యంగా కేసులు, జైళ్లు పాలు చేస్తున్నారని ఉదఘటించారు.నేను ఛాలెంజ్ చేస్తా ఉన్నా..స్థానిక డోర్నకల్ బిడ్డగా అడుగుతున్న ఈ ప్రాంత గిరిజన బిడ్డగా ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు గిరిజన సమాజానికి నేను చేసిన అభివృద్ధి పనుల వివరాలు ఇస్తా కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత డోర్నకల్ కి గిరిజన సమాజానికి మీరు చేసిన పనులు ఏందో చెప్పగలరా అని సవాల్ విసిరారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధి తో పనిచేయాలని హితవు పలికారు.ఈ కార్యక్రమం లో బి అర్ ఎస్ నాయకులు బాదే నాగయ్య,బోడ శ్రీను,ఐలి నరహరి, గుగులోత్ నెహ్రూ నాయక్ అల్లూరి కిషోర్ తదితరులు ఉన్నారు.

# బయ్యారం మండల ఆదివాసీ జేఏసీ చైర్మన్ గా వర్స ప్రకాష్,వైస్ చైర్మన్ గా అలేం కృష్ణ ఎన్నిక



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 29.**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ఆదివాసీ సంఘాలు, మాజీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి బయ్యారం మండలంలోని ఆదివాసి మాజీ సర్పంచులు, ఆదివాసి సంక్షేమ పరిషత్, తుడుందెబ్బ, ఆదివాసి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించడం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వర్స ప్రకాష్ ను, వైస్ చైర్మన్ అలేం కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ జేఏసీ చైర్మన్ వర్స ప్రకాష్ , కోఆర్డినేటర్ పోలేబోయిన వెంకటేశ్వర్లు, కన్వీనర్స్ సనప సోమేశ్,పులుసం మనమ్మ, రమేష్,ఇరుప రాజేష్,ఇరుప శ్రీధర్,బొల్లి మల్సూర్,అలెం హరీష్ బాబు,అలేం సాంబశివరావు,ఇర్ప రామారావు,కారం భాస్కర్,చాట్ల వెంకన్న,పరిశిక రాజు,చాట్ల సంపత్,బచ్చల వెంకటేష్ పాల్గొన్నారు.



# నాగుల పంచమి ప్రత్యేక పూజలు.



**జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి జులై29):-**

జనగామ జిల్లా కేంద్రంలోని, శ్రీ పోచమ్మ దేవాలయంలో, నాగుల పంచమి సందర్భంగా జంటనాగులకి పాలతో అభిషేక కార్యక్రమాలు.అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు. అనంతరం శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి కి పూలు ,పండ్లు, బెల్లం అన్నం సమర్పించి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.పోచమ్మ గుడి ఆలయ కమిటీ సభ్యులు, కృష్ణ, నిడిగొండ కృష్ణ, ముత్యాలు, కేశవులు, వెంకటేష్,భక్తులు శ్రీకాంత్, అశోక్, నవీన్ పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్.. ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు

**దేవరుప్పుల జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య):**

దేవరుప్పుల మండల పరిధిలోని ధరావత్ తండా గ్రామంలో మంగళవారం పేకాట స్థావరంపై పోలీసులు జరిపిన దాడిలో ఏడుగురు పట్టుబడ్డారు. వారి నుండి రూ.2590 నగదు పేక ముక్కలు స్వాధీనపరుచుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై సృజన్ కుమార్ తన సిబ్బందితో మండలంలోని ధారావత్ తండా గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేయగా ఏడుగురు వ్యక్తులు పేకాడుతూ దొరికారు. వారి నుండి రూ.2590 నగదు పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన ధరావత్ సురేష్ ధరావత్ రాజేష్ ధరావత్ నరేష్ ధరావత్ భాస్కర్ నరేష్ ధరావత్ రవి ధరావత్ సోమన్న లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# తాగునీరు కోసం గిరిజనుల అవస్థలు

**పాలకుర్తి జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య)**



పాలకుర్తి మండలం దుబ్బ తండాలో 15 రోజులుగా తాగునీరు రావడం లేదని పాలకుర్తి ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా కు దిగారు. మంచి నీళ్లు రాక, బావుల దగ్గర నుండి నీళ్లు తెచ్చుకుంటూ అవస్థలు పడుతున్నారు. ఈ సందర్భంగా తండా వాసులు మాట్లాడుతూ మా గ్రామంలో మంచి నీటి సమస్య ఉందని అధికారులకు ఎన్నిసార్లు వేడుకున్నా పట్టించుకోవడం లేదంటూ, పాలకుర్తి ఎంపీడీవోకు మరియు మండల అధికారులకు చెప్పిన కాని మా సమస్య పరిష్కారం కాలేదని వారు తెలిపారు. మా సమస్య పరిష్కారం కాలేదు గనుక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాకు దిగమని వారు తెలిపారు.అధికారులు స్పందించి తాగునీరు అందించకుంటే, కలెక్టరేట్ వద్ద ధర్నాకు కూర్చుంటామని గిరిజనులు హెచ్చరించారు.

## నలమాస కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్

**నెల్లికుదురు జూలై29 మేజర్ న్యూస్(సూర్య)**



మండలంలోనివావిలాల గ్రామశాఖ అధ్యక్షులు నలమాస బిక్షపతితల్లి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిందని తెలిసిమంగళవారం మహబూబాబాద్ మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్ వావిలాల వారి స్వగృహంలోనరసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం నెహ్రూ నాయక్ మాట్లాడుతూఆధర్యపడవద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.. వారి వెంట కాంగ్రెస్ శ్రేణులు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, గోగుల మల్లయ్య యాదవ్, నలమాస శ్రీనివాస్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు జాటోత్ వీరన్న నాయక్, మాజీ సర్పంచ్ బోల్లపల్లి శ్రీనివాస్, సుందర్ నాయక్, సతీష్ తదితరులు ఉన్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**దేవరుప్పుల మండల నూతన అధ్యక్షులుగా ఇనుముల నాగరాజు ఏకగ్రీవం**



**దేవరుప్పుల జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య):**
ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ యూనియన్ సభ్యులు మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకొని దేవరుప్పుల మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా ఇనుముల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా నల్ల సతీష్, ప్రధాన కార్యదర్శిగా నోముల సతీష్, కార్యదర్శిగా రెడ్డిరాజుల శ్రీకాంత్, కోశాధికారిగా బానోతు సంతోష్, గౌరవ అధ్యక్షుడిగా బండారి యాదగిరి, జనగామ జిల్లా ముఖ్య సలహాదారుడిగా అమృతం ఆంజనేయులు, జనగామ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా గుగులోతు నరేందర్ నాయక్, కుటుంబ భరోసా అధ్యక్షుడిగా బానోతు వీరు నాయక్ లను నూతనంగా ఎన్నుకున్నారు. కమిటీ ఏర్పాటు అనంతరం ఇనుముల నాగరాజు కమిటీని ఉద్దేశించి ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్లో ఏ విధమైన ఇబ్బందులు ఎదురైనా ఏ సమస్యలున్న నేను అందుబాటులో ఉంటానని, అదేవిధంగా ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఉన్న సహాయ సహకారాలు ఫోటోగ్రాఫర్లకు ఎల్లప్పుడూ ఉంటుందని, నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నాకు బాధ్యత అప్పజెప్పిన ఫోటో వీడియో గ్రాఫర్స్ మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్స్ సభ్యులు వెంకట్, సోమేష్, సుధీర్, నాగేష్, యాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం

**ఉద్యోగులకు బదిలీలు సహజమే....! - ఏపిఎం కిషన్ ను ఘనంగా సన్మానించిన వివోఎస్**



**సంగెం, జూలై 29 (మేజర్ న్యూస్ సూర్య )**
బదిలీపై వెళ్తున్న ఏపిఎం కిషన్ కు మండల కేంద్రంలోని శాంతి మండల సమైక్య అధ్యక్షురాలు ఉమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రవీందర్, ఎంపీ ఓ కొమురయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీడీవో రవీందర్ మాట్లాడుతూ ఉద్యోగి ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి బదిలీపై వెళ్లడం సహజమని అన్నారు. బదిలీపై వెళ్తున్న అధికారికి భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సంఘాలకు ఆయన చేసిన కృషి ఏనలేనిదని కొనియాడారు. ఆయనతో ఉన్న మహిళలు ఉద్యోగులు మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సాధించారని అన్నారు. ప్రతి సంఘానికి బ్యాంకుల ద్వారా రుణాలను అందించరు. వెనుకబడిన మహిళ సంఘాలను ముందంజలో ఉంచడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ కళావతి మాట్లాడుతూ... ఆర్థిక అక్షరాస్యతను అవలంబించి మహిళా సంఘాలను ఉన్నత



స్థాయికి తీసుకెళ్లడంలో ముందున్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సర్ఫ్ పథకాలు గ్రామీణ పేదల మహిళలకు ఉండబడిన పథకాలను పావలా వడ్డీ రుణాలు సకాలంలో అందించారు. ఎస్ హెచ్ జి ఉమెన్ వాళ్లకు ఎన్నో విధాలుగా తోడ్పడుతూ వివరించుకుంటూ మహిళలకు అందే విధంగా ప్రోత్సహించారు. మహిళల అనంతరం ఎపిఎం కిషన్ మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సెర్ప్ ద్వారా చదువుకున్న ఆడపిల్లలను ఆర్థిక స్తోమత లేకున్నా కుట్టుమిషన్ల ద్వారా టెక్స్టైల్ పార్కులో ఉద్యోగాలు కల్పించారు. అలాగే పేద మహిళ సభ్యురాలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లో వారికి ప్రోత్సాహం కల్పించి ఉపాధి కల్పించడం జరిగిందని,వారి కుటుంబాలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడం జరిగింది. బదిలీపై వెళ్లడం పట్ల సిఏలు సిసిలు మహిళలు కన్నీరు మున్నీరయ్యారు. జిల్లాలోనే మండలంలో బ్యాంకుల ద్వారా మహిళ సంఘాలకు అధిక మొత్తంలో రుణాలు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అనంతరం సీసీలు, సిఏలు మాట్లాడుతూ మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా అధిక మొత్తంలో రుణాలు అందించి మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. మహిళా సంఘాలకు అన్ని రంగాలలో రాణించాలని సంఘాల బలోపేతానికి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాధిక కోశాధికారి రమ్యశ్రీ, యూనియన్ బ్యాంక్ మేనేజర్లు చందు, అనిల్, టీజీబీ మేనేజర్ వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ డైరెక్టర్ నరసింహ నాయక్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, గ్రామ కార్యదర్శి రవీందర్, సీసీలు, ఎమ్మెస్, సిబ్బంది, వివిధ గ్రామాల మహిళ సంఘాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# తొర్రూర్ నుండి కేసముద్రం వైపు ఆర్టీసీ బస్సుల సౌకర్యం అందని ద్రాక్షేనా...?

**కేసముద్రం, జూలై 29:**
తొర్రూరు నుండి కేసముద్రం వైపు ఆర్టీసీ బస్సుల ప్రయాణం ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని పలువురు విద్యావంతులు, ప్రజలు కొలిపాక వెంకన్న, మహమ్మద్ జానీ,అశోక్, రామ్మూర్తి, శ్రీను,ఖాన్, సోమయ్య, తౌర్య,బాలు తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు గతంలో తొరూర్ నుండి కేసముద్రం వరకు రోజుకు నాలుగు ట్రిప్పులు తొర్రూర్ డిపో వారు నడిపేవారని తెలిపారు. ప్రజలు బస్సులకు అలవాటైన కొద్ది రోజుల్లోనే కాలేశ్వరం సరస్వతి పుష్కరాలు వచ్చినాయని కేసముద్రం నుంచి నడిచే బస్సులను పుష్కరాలకు మళ్లించడం జరిగినదని తెలిపారు. పుష్కరాలు ముగిసిన తర్వాత మళ్లీ బస్సులను నడపడం లేదని,బస్సు ప్రయాణానికి అలవాటైన ప్రయాణికులు బస్సులు లేకపోవడంతో తిరిగి ప్రైవేటు వాహనాలపై ఆధారపడి ధన,ప్రాణ నష్టాలకు గురి అవుతు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వము ప్రజలకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యం ప్రజలకు అందని ద్రాక్షగా మిగిలిందని, కేసముద్రం నుండి



తొర్రూర్ వైపు కేసముద్రం విలేజి, మహమూద్ పట్నం , ఇనుగుర్తి ,తార్ సింగ్ బావి, నెల్లికుదురు మధ్యలో ఉన్న ప్రయా ణికులు తీవ్ర ఇబ్బందు లను ఎదుర్కొం టున్నారని,వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ స్కూల్లలో చదివే పిల్లల తల్లిదండ్రులు,అందులో పనిచేసే ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల తో పాటు నిత్యం వెళ్లే అనేక మంది ప్రయాణికులు, చిరు వ్యాపారస్తులు ,రైతులు ,కార్మికులు, కర్షకులు ఇబ్బందులు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూ బాబాద్ డిపో వారు తొర్రూరుకు వయా కేసముద్రం,ఇనుగుర్తి మీదుగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ఈ విషయమై మహబూబాబాద్ , పాలకుర్తి ఎమ్మెల్యేలు తక్షణమే కల్పించుకొని తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు కల్పించిన ఉచిత రవాణా సౌకర్యాన్ని ప్రజలకు అందిస్తారని ప్రజలు ఆశిస్తున్నట్లు తారా సింగ్ బావి, చిన్ననాగారం, ఇనుగుర్తి, కేసముద్రం, మహమూద్ పట్నం గ్రామాలకు చెందిన ప్రజలు,విద్యావంతులు కొలిపాక వెంకన్న , మహమ్మద్ జానీ,అశోక్, రామ్మూర్తి,శీను,ఖాన్ సోమయ్య,తౌర్య ,బాలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరు



**టీ పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య)**

కాంగ్రెస్ పార్టీకి పాలకుర్తి ప్రజలు స్థానిక ఎన్నికల్లో మరో అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారని, ఈసారి స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నదే మా లక్ష్యమని టీ పీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రం లో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గ్రామ స్థాయిలో పార్టీ బలాన్ని పెంపొందించేందుకు చేయవలసిన కార్యక్రమాలపై, మద్దతుదారుల సమీకరణపై, ప్రజలతో సంబంధాలను మెరుగుపరచడంపై ఏర్పాటు చేసిన సమావేశం లో ఆమె మాట్లాడుతూ మీకున్న నాయకత్వ నైపుణ్యాన్ని, ప్రజలతో మమేకమయ్యే విధానాన్ని ఉపయోగించి ప్రజల్లో విశ్వాసం పెంచాలి. మహిళలు ఎన్నికలలో కీలకపాత్ర పోషించాలి. మీ క్షేత్ర స్థాయి పని పార్టీ విజయానికి మూలసాధనం. మహిళల సమస్యలను, సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల మధ్య చైతన్యం తీసుకురావాలి. యువతే మార్పుకు నాంది. మీలోని ఎనర్జీని కాంగ్రెస్ పార్టీకి అంకితం చేస్తే పార్టీ పునఃస్థాపన సాధ్యం. ప్రతి ఓటరుని వ్యక్తిగతంగా కలుసుకుని పార్టీ విధానాలను వివరించాలి. ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు బలోపేతం చేయడం, డోర్ టు డోర్ ప్రచారానికి కార్యాచరణ రూపకల్పన చేయాలనీ ఆమె అన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని ముమ్మరం చేయడం, మహిళా మరియు యువజన విభాగాలకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించడం, అవసరమైన రిసోర్సులు, నాయకత్వ మార్గదర్శనం అందించేందుకు పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి చాకలి ఐలమ్మ మార్కెట్ చైర్మన్ లావుడ్య మంజుల భాస్కర్, కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడురాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, మండల మహిళ అధ్యక్షురాలు బండిపల్లి మణెమ్మ, మండల నాయకులు బొమ్మగాని భాస్కర్, బిర్రు సోమేశ్వర్ యువజన నాయకులు, మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర పరీక్షలు మరియు చికిత్స శిబిరం ప్రారంభం



**జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి జూలై 29):-** జనగామ జిల్లా కేంద్రంలోని రమాదేవి ఫంక్షన్ హాల్ శామీర్పేట నందు ఉచిత నేత్ర పరీక్ష మరియు చికిత్స ఆపరేషన్లు కీర్తిశేషులు నెల్లుట్ల నరసింహారావు జ్ఞాపకార్థం వారి సతీమణి ఉమారాణి కుమారులు గౌతమ్, ప్రియతమ్ ఏర్పాటు చేసిన నేత్రాలయం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ వాణి దేవి , ఆరుట్ల దశ్మంత రెడ్డి ముఖ్యఅతిథిలుగా విచ్చేసి ప్రారంభించి మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం మనిషి జీవితంలో తన అవయవాలలో అతి ముఖ్యమైనది కంటి చూపు అని దాని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని కానీ పేద ప్రజల కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స కోసం వేల రూపాయలు ఖర్చుపెట్టే స్తోమత లేని పేద ప్రజలు ఇలాంటి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరసింహారావు తన జీవితంలో పేద ప్రజల కోసం పాటుపడే వారని వారి ఆశయాలను కుమారులు అమెరికాలో ఉన్నప్పటికీ తాము పుట్టిన గడ్డపై ప్రేమతో కొనసాగిస్తున్నారని ఈ నేత్ర పరీక్ష మరియు ఆపరేషన్లు ఈరోజు నుండి 6-8-2025 ఆగస్టు వరకు కొనసాగుతాయని దీనిని ప్రతి ఒక్కరూ ప్రచారం చేసి ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.... ఈ కార్యక్రమంలో న్యాయవాదులు హరిచంద్ర ప్రసాద్ , ప్రసాద్ రావు , మహీదర్ , కొంతం శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, ఉడుగుల రమేష్ , మేకల కళింగ రాజు , రాజనర్సింహా రెడ్డి , బొమ్మకంటి అనిల్, ఆకుల క్రాంతి, నేత్రలయ కోఆర్డినేటర్ రాజు, తదితరులు పాల్గొన్నారు



# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు



**- దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్**

**దేవరుప్పుల జూలై 29 మేజర్ న్యూస్ (సూర్య):**


దేవరుప్పుల మండల కేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీ పరిధిలో గల వాగు నుండి మంగళవారం అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న దాదాసాహెబ్ కాలనీకి చెందిన ఎస్కే కరీం, ఎస్కే సాల ట్రాక్టర్లను పట్టుకొని వారిని అదుపులోకి తీసుకుని ట్రాక్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసిన దేవరుప్పుల మండల ఎస్సై ఊర సృజన్ కుమార్. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా పర్మిషన్ లేకుండా వాగు నుండి అక్రమంగా ట్రాక్టర్లలో ఇసుకను ఇతర మండలాలకు గానీ, గ్రామాలకు గానీ తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# నాగ పంచమి మహోత్సవాలలో పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**కాజీపేట, జూలై 29, మేజర్ న్యూస్ సూర్య.**

ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో కొలువైన ఓషధీశ్వర మానసాదేవి సహిత నవనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం నాగ పంచమి మహోత్సవానికి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు గంటా సీతారామారావు, ఆలయ అర్చకులు మరియు



మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కుల రమణా రెడ్డి లు ఘన స్వాగతం పలికారు. పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు, మహదాశీర్వచనం అందచేశారు.



## బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా

# తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి

- కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలన
- ఆహార నాణ్యత, హైజీన్‌పై పూర్తి దృష్టి
- ఎస్వోపీలను ఖచ్చితంగా పాటించాలని సూచన
- విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక ఆదేశాలు



**రేగొండ, జులై 29, మేజర్ న్యూస్ (సూర్య) :** రేగొండ మండల కేంద్రంలోని ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ.ఆర్.ఎస్. బాలుర వసతి గృహాన్ని మంగళవారం మండల ప్రత్యేక అధికారి ఎడ్ల సునీల్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాస్టల్, పాఠశాల పరిసరాలను సుదీర్ఘంగా పరిశీలించిన ఆయన, విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ, తాగునీటి సరఫరా, వంటశాల పరిశుభ్రత, వంట సామాగ్రి భద్రత వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఫుడ్ కమిటీ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. టాయిలెట్ల పరిశుభ్రత, ఉపాధ్యాయుల హాజరు శాతం, విద్యార్థుల ఆరోగ్య నిర్వహణకు సంబంధించి మెడికల్ ఆఫీసర్ సూచనలు వంటి అంశాలనూ పరిశీలించారు. అధికారులతో మాట్లాడిన ఎడ్ల సునీల్ కుమార్.. ప్రభుత్వం నిర్దేశించిన ప్రామాణిక ప్రక్రియలు (ఏస్వోపీ) తప్పకుండా పాటించాలి. పాఠశాల, హాస్టల్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి. విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు సంబంధిత శాఖలు పూర్తి నిబద్ధతతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రిన్సిపాల్ కూడా ఆయనతో పాటు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**నల్లబెల్లి, జూలై 29, మేజర్ న్యూస్ సూర్య,**

**నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి తెలిపారు. మంగళవారం నల్లబెల్లి మండలం నందిగామ రేలకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిలి మోహన్, వెంకలదాసు రమేష్ అధ్యక్షా గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారథ్యంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. సమావేశంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ ,ఇస్తారు శేఖర్ గౌడ్, మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఫుల్ సింగ్, కార్యదర్శి జెట్టి రామూర్తి, మాజీ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘుపతి రావు, ఎస్టి మండలం అధ్యక్షులు బౌసింగ్ , బిసి సెల్ మండలం అధ్యక్షులు రఘుపతి, నాయకులు సమయ్య నాయక్ ,పోగుల కుమారస్వామి, వైనాల పవన్, దూలపల్లి రవీందర్ రావు , యాకయ్య తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## ములుగు మున్సిపాలిటీ లో కంప్యూటర్ ఆపరేటర్ ల ఇష్టా రాజ్యం




**ములుగు టౌన్, జులై 29, (మేజర్ న్యూస్) :** ములుగు మున్సిపాలిటీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ల ఇష్టా రాజ్యం కొనసాగుతోంది. ములుగు గ్రామ పంచాయతీ నుండి ప్రభుత్వ అనుమతుల మేరకు ములుగు మున్సిపాలిటీ కావడంతో బండారుపల్లి, జీవాంత రావుపల్లె గ్రామాలు మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చాయి. ములుగు మున్సిపాలిటీ పరిధిలో అన్ని రకాల సిబ్బందితో కలిసి 131 మంది వర్కర్స్ పని చేస్తున్నారు. బిల్ కలెక్టర్, వాటర్ సప్లై, ఎలక్ట్రికల్, లైన్ మెన్, శానిటేషన్, డ్రైవర్లు, జవాన్ లు కంప్యూటర్ ఆపరేటర్ లు పని చేస్తుండగా ములుగు లో ప్రధానంగా కంప్యూటర్ ఆపరేటర్ కిరీటి, బండా రుపల్లి రాజేంద్ర ప్రసాద్, జీవంత రావు పల్లి హరీష్ లు పని చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల కు ప్రభుత్వం నిర్దేశించిన ధరకు ఇసుక సప్లై చేస్తుండగా కంప్యూటర్ ఆపరేటర్ లు లబ్ధి దారులకు అప్లై చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు విన వస్తున్నాయి. దీంతో పలువురు లబ్ధిదారులు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో కొందరు ఆపరేటర్ లు తమను పట్టించుకోవడం లేదని, లబ్దిదారులకు ఎలాంటి సమాచారం కంప్యూటర్ ఆపరేటర్ లు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ఎం జె పి పెద్దాపూర్ బీసీ వెల్ఫేర్ పాఠశాల

# విద్యార్థులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం

### ఆర్.బి.ఎస్.కె పరకాల టీం బీ వైద్య బృందం ఆధ్వర్యంలో




**ఆత్మకూరు జూలై 29, మేజర్ న్యూస్ (సూర్య)**
మహాత్మా జ్యోతిబా పూలే టెలెంగానా బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (గర్ల్స్), (పెద్దాపూర్) లోని గుడెప్పాడ్ పాఠశాలలో జూలై 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్ బి ఎస్ కె )పరకాల టీమ్ బి వైద్య బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత ,ఏ టి పి చంద్రకళ, మరియు హెచ్ ఎస్ అస్మా సమన్వయంతో చేపట్టారు. శిబిరంలో విద్యార్థులందరికీ సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన మందులు అందించారు. ఈ సందర్భంగా రక్తహీనత, థైరాయిడ్, షుగర్, పి సి ఓ డి కడుపునొప్పి, జ్వరం, దగ్గు వంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థినులను ఆర్. బి. ఎస్. కె వాహనంలో ఆత్మకూర్ పి హెచ్ సి కి తరలించి, అక్కడ డా. స్వాతి మెడికల్ ఆఫీసర్ ద్వారా వైద్య పరీక్షలు, చికిత్సలు అందజేస్తున్నారు. అలాగే విద్యార్థులకు చర్మ రోగాలు, దగ్గు, జ్వరం, వాంతులు, డయేరియా, మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధుల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ వైద్య శిబిరం విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టిపెట్టడంలో మైలురాయిగా నిలిచిందని, ఇటువంటి కార్యక్రమాలు సమయానికి నిర్వహించడంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## నడికూడ మద్యం షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సిఐ కి మెమోరాండం



**నడికుడ జులై 29 మేజర్ న్యూస్ సూర్య**
నడికూడ మండల కేంద్రంలో ఉన్నటువంటి మద్యం షాప్ లో ఎమ్మార్పీ రేట్ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బుర్ర దేవేందర్ గౌడ్, పర్నెం మల్లారెడ్డి, చాడ తిరుపతిరెడ్డి, పెద్దబోయిన రవీందర్ యాదవ్ లు పరకాల ఎక్సైజ్ సిఐ కి మెమోరాండం ఇచ్చారు. వారి వివరాలు....... మండల కేంద్రంలోని వైన్ షాపులో ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ రేటు కంటే అధిక ధరలు పెంచి మండలంలోని వివిధ గ్రామాలకు వాహనాల ద్వారా అక్రమంగా మద్యం తరలిస్తూ బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారని అడిగితే డిపార్టుమెంటును మేయింటెన్ చేయాలి,గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వాహకులకు సెక్యూరిటీ ఇవ్వాలి,ఇంకా ఇతర ఇతరత్రా ఖర్చులు ఉంటాయని అందువల్లనే అధిక రేటుకు విక్రయిస్తున్నట్టు నిర్వాహకులు భాహాటంగానే చెబుతున్నారని వారు తెలుపుతున్నారు. అంతేకాకుండా సంబంధిత శాఖకు కూడా నజరానా ఇస్తున్నట్టుగా చెబుతున్నారు. ఎలాంటి నియమనిబంధన లేకుండా ఇష్టారాజ్యంగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని దీనిపై అధికారులు స్పందించి మద్యం షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజల తరఫున కోరుతున్నట్టు ఎక్సైజ్ సీఐకి ఇచ్చిన మెమోరాండంలో పేర్కొన్నారు.

## పరపతి సంఘాన్ని సమిష్టిగా ముందుకు తీసుకెళ్దాం



**భూపాలపల్లి టౌన్ జులై 29 మేజర్ న్యూస్ సూర్య:**
కౌండిన్య పరపతి సంఘం కార్యవర్గ సమావేశం మంగళవారం స్థానిక సంఘమిత్ర కళాశాలలో నిర్వహించారు సంఘ సమావేశంలో భాగంగా అధ్యక్ష, కార్యదర్శి గాజర్ల అశోక్ గౌడ్, బాలగోని రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ. గడిచిన ఏడాది కాలంగా మనమంతా ఐకమత్యంతో సంఘాన్ని స్ఫూర్తిదాయకంగా నడుపు కోవడం ఘనవిజయంగా భావిస్తున్నామని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్ తరాలకు స్ఫూర్తినింపే కార్యక్రమాలను నిర్వహించేందుకు, ప్రణాళిక బద్ధంగా రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగుదామన్నారు. అదే విదంగా అనంతరం ఏడాది కాలంగా జమ చేసిన పొదుపులు, అలాగే మన సంఘం కోశాదికారి ముత్యాల రాజబాబు గౌడ్ తెలిపిన పొదుపుల నిర్వహణ పరమైన సమస్యలను, భవిష్యత్ ప్రణాళికలను చర్చించడం జరిగింది. ముఖ్యంగా జూన్ లో పొదుపు సంఘం ఏడాది సమావేశం కొన్ని ఇబ్బందుల వల్ల ననిర్వహించలేకపోయామని. ఆగస్టు నెల 31వ తేది ఆదివారం భూపాలపల్లి పట్టణంలో సంఘం ఏడాది కాలపు సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని. వారన్నారు. ఈ సమావేశంలో కంకటి రాజవీరు గౌడ్, శ్రీపతి ప్రబాకర్ గౌడ్, ముంజాల రవీందర్ గౌడ్ , తాటి అశోక్ గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్ గుర్రం తిరుపతి గౌడ్, ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు సంఘ సభ్యులు గౌని ఎల్లగౌడ్, సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ హరిక్రిష్ణ గౌడ్, గౌడ సోదరుడు పెరుమాండ్ల రమేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

## నేటి యువతకు క్రాంతి కుమార్ ఆదర్శం

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సన్మానం




**గణపురం జూలై 29 మేజర్ న్యూస్ సూర్య:**
నేటి యువతకు క్రాంతి కుమార్ ఆదర్శప్రాయుడని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు. మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కుమ్మరి స్వరాజ్యం రవి దంపతుల కుమారుడు క్రాంతి కుమార్ బీఫార్మసీ అకాడమిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించగా మండల అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు కట్ల శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్లస్వామి ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఫీట్ల రంజిత్ ,ఎడ్ల సదానందం, రత్నం రామకృష్ణ, ఈర్ల సారయ్య, ఇనుముల రాజు, గుర్రం భద్రయ్య ,రామంచ కిరణ్ ,ఎలుక పెల్లి రాజు, రామంచ మధుకర్, ఎలుక పెల్లి సుమన్ పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటుపై అవగాహన కల్పించాలి....

**ములుగు, సూర్యప్రతినిధి జులై 29 (మేజర్ న్యూస్)**



ప్రజల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించాలని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా పోలీసులు వ్యవహరించాలని జిల్లా ఎస్పీ శబరిష్ సూచించారు. ములుగు జిల్లా కేంద్రం లోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జిల్లా ఎస్పీ డా. శబరిష్. పి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్, సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి, వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. కోర్టులో ట్రయల్ లో ఉన్న కేసుల గురించి ఆరా తీసి, ప్రతికేసులోను తప్పనిసరిగా సాక్షులకు, సాక్షులకు సమన్లు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టు కానిస్టేబుల్ లు విధులు నిర్వహించాలని, అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్ అప్డేట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు. యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ , సిఐ వెంకటాపురం రమేష్, సిఐ పస్రా దయాకర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ రాజు, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూరునాగారం రాజ్ కుమార్, ఎస్ఐ మంగపేట సురేష్, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, ఎస్ఐ వాజేడు సతీష్ , ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, డిసిఆర్బి ఎస్సై జగదీష్, ప్రొబేషనరీ ఎస్ఐ లు, ఐటీ కోర్ టీం, సిబ్బంది పాల్గొన్నారు.